నవతెలంగాణ
1
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం డిసెంబర్ 15, 2023 www.navatelangana.com

రైతులు దళారులను ఆశ్రయించొద్దు

● తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ రామారావు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులు దళారులను ఆశ్రయించొద్దని, పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు సూచించారు. గురువారం మండలంలోని రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ సంగ్గెం రమేష్, రుద్రారం ఉపసర్పంచ్ బుడిగే వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఏఈఓ మనీషా, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి పనులను పరిశీలించిన డీపీఓ



నవతెలంగాణ - కాటారం

మండలంలోని బయ్యారం గ్రామంలో నిర్మించిన పల్లె ప్రకృతి పనులను జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశలత పరిశీలించారు. బయ్యారం గ్రామం పల్లె ప్రగతి పనులలో భాగంగా నిర్మించిన స్మశాన వాటిక వాడకం సెగ్రిగేషన్ షెడ్ వాడకంను పర్యవేక్షించారు. అనంతరం డ్రైన్లు పరిశీలించారు. రికార్డ్స్ తనిఖీ చేసి సర్పంచ్ కు పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఉపేంద్రయ్య, సర్పంచ్ సంధ్య సురేందర్, పంచాయతీ కార్యదర్శ రజిత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

గ్రామీణ డాక్ సేవక్(జీడీఎస్)ల సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ బ్యాంక్ సేవక్ యూనియన్ నాయకులు సాధిక్ పాషా, ఊకే నాగేశ్వరరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్ట్ ఆఫీస్ ముందు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చూశారు. ఈ సందర్భంగా సాధిక్ పాషా, నాగేశ్వరరావు లు మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవక్‌లకు 8గంటల పని, పెన్షన్, సీనియర్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 12, 24, 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని కోరారు. గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజీ రూ.5లక్షలకు పెంచాలన్నారు. జీడీఎస్ కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. టార్గెట్లతో వేధించకుండా, పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫారసు చేసిన బంచింగ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇర్ప వెంకటేశ్వర్లు, భాషా, సందీప్, సాహిత్య అశోక్, హరీష్, భాస్కర్, అజిత్, శ్రీలత, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



గణపురం : కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులకు కనీస వేతనాలు, కనీస సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. 8 గంటల పని కల్పించి పెన్షన్ తో సహా రెగ్యులర్ చేయాలనీ, డిమాండ్ చేశారు. టార్గెట్స్ పేరుతో ఉద్యోగులను వేధించడం ఆపాలని కోరారు. ఇన్సెంటివ్ లేకుండా ప్రతి పనిని వర్క్‌లోడ్ కింద తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర యూనియన్ల జేఏసీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఓల్లాల కష్ణ, శైలజ, సాయి, ధనుష్, సత్యనారాయణ, స్వరూప, విద్యావతి. తదితరులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ : తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు జీడీఎస్ ఉద్యోగులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమ్మె చేస్తున్నట్లు జీడీఎస్ ఉద్యోగులు తెలిపారు. కమిషన్ పద్దతిని రద్దు చేస్తూ అన్ని రకాల సేవింగ్స్ స్కీంలను పని భారంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులు ఆపాలని కోరారు. ఏఐజీడీఎస్‌యూ సెక్రటరీ కుడుదుల కిష్టయ్య గారు రాజబాబు, వజీర్ ఖాన్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, రాజమల్లు, మధుసూదన్ రెడ్డి, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ప్రతి అడుగు అభివృద్ధి వైపే : మంత్రి సీతక్క

● పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రిగా దనసరి అనసూయ సీతక్క గురువారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లు 100 రోజుల్లో అమలు చేస్తామని సమ్మక్క సారలమ్మ దీవెనలతో రాబోయే రోజుల్లో మరింత అభివద్ధి చేసుకుందాం అని అన్నారు. తనను ఆదరించి అక్కున చేర్చుకొని ఆశీర్వదించిన ములుగు ప్రజలకు సేవ చేస్తానని సీతక్క అన్నారు.

సీతక్కకు శుభాకాంక్షలు : మండల వాసులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూర్య(సీతక్క) బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా గురువారం మండలం నుండి మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గోవిందరావుపేట మండలమునకు చెందిన నాయకుడు కావడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అనేక వాహనాలను కార్యకర్తలు తరలి వెళ్లారు. మహిళా కార్యకర్తలు కూడా భారీ సంఖ్యలో ధరణి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి డాక్టర్ సీతక్క కూడా సుదీర్ఘ ప్రయాణం చేసి వచ్చిన తన నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కూడా మండలం నుండి తరలి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు.



కార్మికుల సొంత ఇంటి కల నెరవేరుస్తాం

● ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించండి : సీఐటీయూ రాష్ట్ర నాయకులు బి మధు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ని గెలిపిస్తే ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేరుస్తామని, ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు విజ్ఞప్తి చేశారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్, కేటికే -5 గనిలో బ్రాంచ్ కార్యదర్శి కంపేటీ రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా మధు హాజరై ప్రసంగించారు. కార్మికులలో అత్యధిక విశ్వసనీయత కలిగిన సిఐటియుని ఆదరిస్తే పెర్క్స్‌పై ఇన్‌కం టాక్స్ రద్దు చేయిస్తామని హామీ ఇచ్చారు. గతంలో సీఐటీయూ ఎటువంటి గుర్తింపు లేకుండానే కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేసి హక్కులు సాధించిన ఘన చరిత్ర ఉందని గుర్తు చేశారు. గతంలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు అవినీతికి పాల్పడుతూ డిపెండెంట్ ఉద్యోగాలను వ్యాపారంగా మార్చుకున్నాయని దుయ్యబట్టారు. సీఐటీయూకి పట్టం కడితే రూపాయి ఖర్చు లేకుండా డిపెండెంట్ ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కోల్ ఇండియాలో అమలవుతున్న ఒప్పందాలు సింగరేణిలో అమలు కాకపోవడానికి ఈ చేతకాని , అసమర్ధ కార్మిక సంఘాలు కారణం కాదా అని, వారి అలసత్వం వల్ల కార్మికులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీఐటీయూ నాయకులు బందు సాయిలు మాట్లాడుతూ స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కరించడంలో సీఐటీయూ ముందు వరుసలో ఉండి పని చేస్తుందని అన్నారు. సంస్థ బాగుపడాలన్నా, కార్మికుల ఆశయాలు నెరవేరాలంటే ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు పుష్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ కేవలం సీఐటీయూ గెలుపుతో సింగరేణి పరిరక్షణ సాధ్యం అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆనంగి సురేష్, అకుదారి రమేశ్, గడప శేఖర్, గుడెల్లి శ్రీకాంత్, నాగమల్లు తదితరలు పాల్గొన్నారు.

తడిసి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి : బాధిత రైతులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల కురిసిన తుఫాన్ వర్షాలకు తడిసిన రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఖరీదు చేయాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గురువారం మండల కేంద్రంలో తడిసి రంగు మారి మొలకెత్తిన ధాన్యాన్ని రైతులు పాత్రికేయులకు చూపించి తమ బాధలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వర్షాలు ఏగతాటిగా మూడు రోజులపాటు కొరియడంతో ధాన్యం ఆరబోసుకునే అవకాశం లేకుండా పోయిందని రాశుల కింది భాగంలో రంగు మారడం మరికొన్ని చోట్ల మొలకెత్తడం జరిగిందని అన్నారు. ఒక్కో రైతు వద్ద 10నుండి 15 బస్తాల వరకు ధాన్యం తడిసిపోయిందని అన్నారు ఖరీదు చేసేందుకు ప్రభుత్వం ముగ్గు చూపడం లేదని అన్నారు. ఇప్పటికైనా స్పష్టమైన ఆదేశాలు కొన్ని కేంద్రాలకు జారీ చేసి తడిసిన ధాన్యాన్ని ఖరీదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకట్ రెడ్డి, రాములు రాము వెంకటేశ్వరరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఈ సంధ్య, మహిళ రైతు

నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకడా చూసుకోవాలి. తడిసి రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఏ లాంటి నిబంధన లేకుండా ఖరీదు చేయాలి. ప్రభుత్వం పేర్కొన్న విధంగా ఈ సీజన్ కు బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలి.



మంత్రులకు శుభాకాంక్షలు

● భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సచివాలయంలోని తమ తమ చాంబర్లలో పలువురు మంత్రులు బాధ్యతలు గురువారం స్వీకరించారు. కాగా, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖల మంత్రి సీతక్క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి, వారికి పూల బొకేలు ఇచ్చి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజర్ల అశోక్, ఇస్లావత్ దేవన్, పిప్పాల రాజేందర్, మాచర్ల సంతోష్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రిగా దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో మంథని నియోజకవర్గం నుంచి ఐదోవసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి దుద్దిళ్లకు రాష్ట్ర పరిశ్రమ, ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా నియమించడంతో గురువారం ఉదయం సచివాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.వేదపండితులచే మంత్రోత్సరణలు చేసి దుద్దిళ్లకు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యర్, పరిశ్రమల శాఖ కార్యదర్శి జయెస్ రంజన్, కష్ణ భాస్కర్,దుద్దిళ్ల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌గా ఏ నరేష్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌గా ఏ నరేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. పోలిసు శాఖలో 1991లో ఎస్సైగా ఎంపికయిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్ లో ఎస్సై గా విధులు నిర్వహించారు. ఎస్సై గా రాయకల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో పనిచేసి 2006 లో సీఐగా పదోన్నతి పొంది సిఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీ గా పదోన్నతి పొందారు. డీఎస్పీగా మహబూబాబాద్, మామునూర్ ఏసీపీగా విధులు నిర్వర్తిస్తూ, 2023లో అదనపు ఎస్పిగా ప్రమోషన్ పొంది, సిఐడి వరం గల్ అదనపు ఎస్పీగా పనిచేస్తూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌గా బదిలీపై వచ్చారు. అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ కు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలు

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు




సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానంగా అన్ని రంగాల్లో బాగా రాణిస్తు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవర ణంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవద్దుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో చేపట్టిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను పురస్క రించుకొని నిర్వహించిన జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించి మాట్లాడారు. అన్ని అవయవాలు సక్రమం గా పనిచేసే వ్యక్తులు విజయాలను సాధిస్తే, ప్రతి కూలతలను అదిగమిస్తూ అసమాన విజయాలను సాదించే దివ్యాంగులు ఎంతోమందికి స్ఫూర్తి ప్రదా తలుగా నిలుస్తారని అన్నారు. దివ్యాంగుల తల్లి తండ్రుల కన్న టీచర్లు, గార్డి యన్లు పిల్లలకు తోడుగా నిలిచి వారికి సకాలంలో సరైన ప్రోత్సహన్ని అందిస్తు ముందుకు నడిపిస్తున్న వారందరిని కలెక్టర్ అభి నందించారు. జిల్లాస్థాయి ఆటల పోటిలలో పాల్గొన్న వారందరు రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుతమైన విజయాలను సాధించాలని ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం క్రిడా పోటీలను ప్రారంబించారు. తదనంతరం దివ్యాం గులతో కలిసి చెస్ పోటీలో పాల్గొన్నారు. జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో శారీరక వైకల్య సమస్యలను అదిగమించి ఉత్సాహంగా పాల్గొం టున్న వారి ఆటతీరును వారి ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డీఎంహెచ్ఓ అప్పయ్య, డీఈఓ పాణీని, దివ్యాంగుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

● ఎంఈఓ కొడెపాక రఘుపతి

నవతెలంగాణ-చిట్యాల



పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకో వాలని మండల విద్యాశాఖ అధికారి కూడా రఘుపతి అన్నారు గురువారం మండలంలోని చిట్యాల చల్లగరిగా ఉన్నత పాఠశాలలను సందర్శించి ఎస్ఎస్సి ప్రత్యేక తరగతులను పరిశీలించడం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో ఉదయం సాయంత్రం అదనంగా గంట సమయం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులందరూ 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని తగు సూచనలు చేశారు.

ప్రజా దర్బార్ పిటిషన్‌పై ఆర్డీవో విచారణ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలం లోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సంధి సులోచన అనే మహిళ సీఎం నిర్వహిస్తున్న ప్రజా దర్బారులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆదేశాల మేరకు ఆర్డీవో రమాదేవి గురువారం విచారణ చేపట్టారు. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన భూ వివాదంలో అదే గ్రామానికి చెందిన ఒక ఎస్సై అతని సమీప బంధువులు రహదారిని ఆక్రమించుకుని, ఆ దారిపై వ్యవసాయ సేద్యం కోసం వెళ్లే రైతులపై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ వేములపల్లి గ్రామానికి చెందిన సందిల్ల సులోచన సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా దర్బారులో ఫిర్యాదు చేశారు. ఈ భూ తగాదాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించడంతో ఆర్డీవో రమాదేవి తహసిల్దార్ సునీత, ఆర్ఐ సురేందర్ రెడ్డి, ఎస్సై జాడి శ్రీధర్ గ్రామంలోని వివాదస్పద రహదారిపై విచారణ చేపట్టారు. తుది నివేదిక జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు.



వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్న జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి

నవతెలంగాణ -తాడ్వాయి

అసెంబ్లీ ఎన్నికలలో ములుగు ఎమ్మెల్యే సీతక్క భారీ మెజార్టీతో గెలుపొంది, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పదవి దక్కడంతో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి గురువారం వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వన దేవతలకు పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు శాలువాలు కప్పి వనదేవతల ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి మాట్లాడుతూ మన ఆడబిడ్డ సీతక్కను ఓడించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నినా కెసిఆర్, కేటీర్, హరీష్ రావు, ఎమ్మెల్సీలు, ఇన్చార్జులు ములుగులో తిష్ట వేసి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినప్పటికీ. ప్రజా నాయకురాలు నిత్యం ప్రజల సేవకు అంకితమై ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న సీతక్కను ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకుని, బీఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పి ములుగు జిల్లాల్లో అత్యధిక మెజార్టీ తో గెలిపించుకున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ములుగు జిల్లాల్లో అభివద్ధి చేసి జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి సీతక్క తోనే సాధ్యం అన్నారు. భవిష్యత్‌లో సీతక్క మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



కాకతీయుల నిర్మాణాలు అద్భుతం

● ఆస్ట్రేలియన్ పరిశోధక విద్యార్థి చేయా

నవతెలంగాణ-గణపురం

కాకతీయులు నిర్మించిన ఆలయాలు అద్భుతమని ఆస్ట్రేలియా దేశానికి చెందిన పరిశోధక విద్యార్థి చేయా అన్నారు. గురువారం ఆయన వరంగల్ వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్, రామప్ప దేవాలయాలతో పాటు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల ను సందర్శించారు. మొదట ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ శిల్ప సంపదను ప్రాకారపు ఆలయాలను వీడియోలు ఫోటోలు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల రాతి కట్టడాలు ఎంతో అద్భుతమని కాకతీయులు నిర్మించిన ముఖ్య ఆలయాలను చూసానని ఇది ఎంతో అనుభూతినిచ్చిందన్నారు. భారతదేశంలోని ముఖ్య కట్టడాలను పరిశీలించి వాటిపై పరిశోధన చేస్తున్నట్లు చేయా తెలిపారు. అనంతరం అర్చకులు నరేష్ ఆయనకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

రాష్ట్ర అభివృద్ధికి కృషి : దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు



రాష్ట్ర అభివద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా కషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల,ఐటీ,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. అసెంబ్లీలో ఐటీ, పరిశ్రమలు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా మొదటి అసెంబ్లీ సమావేశాలు గురువారం జరిగాయి. ఈ సమావేశంలో దుద్దిళ్ల మాట్లాడారు అంచెలంచెలుగా ఎదిగి స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.శాసనసభలో మంచి సంప్రదాయాన్ని ఏర్పాటు చేస్తారని స్పీకర్ పై పూర్తి నమ్మకం ఉందన్నారు.స్పీకర్‌కు మద్దతు తెలిపినందుకు విపక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు.స్పీకర్ నిర్ణయాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. తన తండ్రి శ్రీపాదరావు కూడా ఇదే శాసనసభలో పని చేసి ఆ చైర్‌కు ఔన్నత్యాన్ని తీసుకొచ్చారని దుద్దిళ్ల గుర్తుచేశారు.

మంత్రిని కలిసిన వినుకొండ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ -మహాముత్తారం

హైదరాబాద్ సచివాలయంలో ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దుద్దిళ్ల శ్రీధర్ బాబును గురువారం రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా ప్రవీణ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్ల అధ్యా పకులుగా పని చేస్తున్న దుప్పటి ప్రవీణ్ జయ ప్రకాష్‌ని తెలంగాణ ఎస్సి,ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘము రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా నీయమిస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ గురు వారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల కొరకు, వారి అభివృద్ధి కొరకు, తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. తనను రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి రవికి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ

ములుగు - భూపాలపల్లి

శుక్రవారం | డిసెంబర్ 15, 2023 | www.navatelangana.com

కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పచ్చశేషగిరిరావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోస పోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మణ్ రావు, తుక్కాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి : ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ- ములుగు

వికాసం పాఠశాల భవనాలు, యాత్రికుల కోసం నిర్మిస్తున్న డైనింగ్ హాల్స్, యాత్రికుల షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో మేడారం వెళ్లే భక్తుల కోసం నిర్మిస్తున్న కిచెన్-కమ్-డైనింగ్ హాల్,యాత్రికుల షెడ్, ములుగు వద్ద వికాసం పాఠశాల భవనాన్ని గురువారం ఆయన పరిశీలించారు. గ్రామంలో కిచెన్ కమ్ డైనింగ్ హాల్, యాత్రికుల షెడ్ భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కాంపౌండ్ వాల్, టాయిలెట్ బ్లాక్ నిర్మాణాన్ని పరిశీలించారు. కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాక్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ ఎ హేమలతను ఆదేశించారు. కిచెన్ షెడ్, భవనానికి సిసి అప్రోచ్ రోడ్డును తక్షణమే గ్రౌండ్ చేయాలని, జనవరి నెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేసి ఫిబ్రవరి 21 నుంచి 24 ఫిబ్రవరి 2024 నిర్వహించే మేడారం మహా జాతర సందర్భంగా భక్తులకు భవనాన్ని వినియోగించేలా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్‌ను ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ములుగులో రూ.220 లక్షల అంచనాతో నిర్మిస్తున్న వికాసం పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించారు. డార్మిటరీ హాళ్లు 2 సంఖ్యలు, మరుగుదొడ్లు (6ం6), వికలాంగ పిల్లల కోసం అటాచ్డ్ టాయిలెట్ 1 నంబర్లు, కేర్ టేకర్ రూమ్ 1 నంబర్లు, డాక్టర్ రూమ్ 1 నంబర్లు,



క్లాస్‌రూమ్‌లు 4 నంబర్లు, డైనింగ్ హాల్ 1 నంబర్లు, కిచెన్ 1 నంబర్లు, స్టోర్ రూమ్ 1 నంబర్, సెక్యూరిటీ రూం 1 నంబర్ ల ప్లాస్టరింగ్ పనులు జరుగుతున్నాయని, జనవరి నెలాఖరులోగా భవనాన్ని అప్పగిస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ ఎ. హేమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంపత్ తెలిపారు. పని నాణ్యత, పరిమాణంలో సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. పాఠశాల ప్రారంభించే ముందు తరగతి గదులలోని అంతర్గత పెయింటింగ్‌లను ఇతర విలాసం భవనం నుండి పొందాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు, ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి

ఏటూరు నాగారం ఐటీడీఏ : రానున్న పదవతరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణతశాతం మరింత పెరగాలని ఐటీడీఏ పీఓ అంకిత్ ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను పీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటి అంతస్తులో పైకప్పు పనులను పరిశీలించి, జిఐ షీట్లతో ఎలాంటి లోపాలు, వర్షానికి కురవడం లేకుండా లీకేజీలు కాకుండా కప్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో సోలార్ పనితీరు మెరుగుగా లేదని, వెంటనే గుత్తేదారుడికి సమాచారం ఇచ్చి మరమ్మతు చేయాలని ఈఈ హేమలతను ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. సమస్యల గురించి ప్రధానోపాధ్యాయురాలు రేవతిని ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థుల పనితీరును మెరుగుపరచడానికి ప్రత్యేక తరగతులు, స్లిప్ టెస్ట్‌లు నిర్వహించాలని హెడ్ మాస్టర్‌ను ఆదేశించారు. సాయంత్రం సమయంలో ప్రత్యేక స్నాక్స్, ఎస్ఎస్‌సి యాక్షన్ ప్లాన్ అమలుపై ఆరా తీశారు. ప్రతి గిరిజన సంక్షేమ సంస్థ నుంచి కనీసం 5 మంది విద్యార్థులు 10/10 జీపీఏ పొందాలన్నారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, దాని నిర్వహణను అందుబాటులో ఉన్న కార్మికులతో పరిశీలించారు. ప్లాంట్ ద్వారా నీరు సరిపోవడం లేదని హెచ్‌డబ్ల్యూఓ శ్రీలత పీఓకు వివరించారు. గణాంక అధికారి రాజ్‌కుమార్‌ను ఫోన్‌లో సంబంధిత టెక్నీషియన్‌కు ఫోన్ చేసి వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. జీసీసీ ద్వారా సరఫరా అవుతున్న సరుకుల నాణ్యతను పరిశీలించిన తర్వాతనే గోదాంలోకి అనుమతి ఇవ్వాలన్నారు. సిక్ రూమ్‌లో మందులు నిల్వ చేసి ఉంచాలన్నారు. శుభ్రత పాటించాలని, పిల్లల అనారోగ్య సమస్యలు వస్తే ఉన్నతాధికారులకు, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి చికిత్స అందించాలన్నారు.



బీఎంఎస్‌ను ఆదరించాలి : శ్రీనివాస్

నవతెలంగాణ -కోల్ బెల్ట్

నేడు సింగరేణి సంస్థ ఉన్న పరిస్థితులలో బతికి బట్ట కట్టాలంటే ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో బిఎమ్ఎస్‌ను గెలిపించాలని ఆ సంఘం భూపాల పల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే -6 ఫిట్ సెక్రటరీ కార్తీక్, కెఎల్పి పిట్ సెక్రటరీ ఎండి యూసుఫ్ ఆధ్వర్యంలో జరిగిన గేటు మీటింగ్ లకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ గద్దెనెక్కి సింగరేణి బొగ్గును ట్రాన్స్కో, జన్కోలకు తరలించి 26,700 కోట్ల రూపాయల అప్పును పేర్చి పెట్టారని దుయ్యబట్టారు. నోరు మెదపని దాని అనుబంధ గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ ఉండి కార్మికులకు ఏం ప్రయోజనం అని నిప్పులు చెరిగారు. ఏఐటియూసి, టీబీజీకేఎస్ దొందూ దొందేనని కేసీఆర్‌కు తొత్తులాగా మారాయని అన్నారు. ఆనాడు కేసీఆర్ ఇచ్చిన హామీలను ఏనాడు ప్రస్తావించని కార్మిక సంఘాలుగా, కార్మిక ద్రోహ సంఘాలుగా చరిత్ర సష్టించాయని దుయ్యబట్టారు. బి ఎం ఎస్ ని కార్మికులు ఆదరించి పట్టం కడితే ఇన్కమ్ టాక్స్ రియంబర్స్ మెంట్ అమలు చేస్తామని, స్వంత ఇంటి కల 2 గుంటల స్థలంతో నెరవేరుస్తామని ,జెన్కో ట్రాన్స్కోల సింగరేణి బకాయిలను ఇప్పిస్తామని, నూతన బొగ్గు బ్లాకుల కోసం టెండర్లలో పాల్గొని సింగరేణిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, తదితరవి పరిష్కరించి డిస్మిస్ కార్మికుల ఉద్యోగాలను షరతులు లేకుండా ఇప్పిస్తామని, బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వి.సుజెందర్ బ్రాంచి కార్యదర్శి, మల్లేష్, స్వామి, పాండ్రాల మల్లేష్, పునీత్, సాగర్, మొగిలి, భాస్కర్ నర్సింగరావు,సదానందం. రాజిరెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణ దానం : ఎస్సై

నవతెలంగాణ-మంగపేట

రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్సై గోదరి రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్ లో జ్వాలా యూత్ ,ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకాలంలో రక్తం అందక ప్రాణాలు పోగొట్టుకున్నవారు అనేక మంది ఉన్నారని అన్నారు. రక్తం కొరతతో పడుతున్న ఇబ్బందులను కొంత మేర తగ్గించాలనే సంకల్పంతో జ్వాల యూత్ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసి 25 మంది నుండి రక్తాన్ని సేకరించి ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రికి అందించడం అభినందనీయమన్నారు. రక్తదాన ఆవశ్యకతను యువత తెలుసుకుని ముందుకు వచ్చి రక్తదానం చేయాలని రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్వాలా యూత్ ఉపాధ్యక్షులు పుల్లంశెట్టి అజయ్,ప్రధాన కార్యదర్శి మునిగల రాకేష్, బండపల్లి రవి,కార్యదర్శి ఆత్మకురి సతీశ్, గౌరవ సలహాదారులు కళ్లెబోయిన సురేష్, చాదా మల్లయ్య, రవి గుప్తా, ఎండి గఫ్ఫార్ ఖాన్ ,పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గుగ్గిల్ల సురేష్, కొండపర్తి నగేష్, మరియు సభ్యులు గగ్గురి మహేష్, సురేష్,ప్రకాష్ పాల్గొన్నారు.

‘క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి’

నవతెలంగాణ-వెంకటాపురం

ఆదివాసీ గ్రామాల్లో క్రీడలు వారిలో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి అని బర్లగూడెం సర్పంచ్ కోరసా నరసింహ మూర్తి పేర్కొన్నారు. గురువారం బర్లగూడెం పంచాయతీలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి చింత సోమ రాజు ప్రారంభించారు. బర్లగూడెం గ్రామపంచాయతీ లో ఉన్న తొమ్మిది గ్రామాల నుండి 20 జట్లు ఈ టోర్నీ లో పాల్గొన్నాయి. పంచాయతీ పరిధిలో ఉన్న క్రీడా కారులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు సర్పంచ్ కొర్స నర్సింహామూర్తి తెలిపారు. క్రీడాకారుల కోరిక మేరకు ఈ టోర్నీ నిర్వహించినట్టు తెలిపారు. పిఈటి లు గా చింత జగన్, బొచ్చ నర్సింహా మూర్తి, గొంది హన్మంత్ వ్యవహారించారు. ప్రథమ స్థానం లో గెలుపొందిన మహితపురం విజేతలకు ఆదివాసీ న్యాయవాది ఏ ఎన్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, కానిస్టేబుల్ చింత సర్వేశ్వర్‌రావు చేతుల మీదుగా 3 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ద్వితీయ స్థానం పొందిన ఒంటిమామిడి విజేతలకు రెండు వేల రూపాయలు



కరాటే మాస్టర్ గొంది హన్మంత్ రావు, కార్యదర్శి తాటి మౌనిక, పి ఈటిలు జగన్,బొచ్చ నర్సింహా మూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. తతీయ స్థానం లో నిలిసిన జెల్లా కాలనీ విజేతలకు ఉప సర్పంచ్ ఇర్ప రవి పదిహేను వందల రూపాయలు అందించారు. నాల్గవ స్థానం లో నిలిచిన చిన్నగాంగారం క్రీడాకారులకు వార్డ్ మెంబర్ ఇర్ప బాబు చేతుల మీదుగా వెయ్యి రూపాయలు అందజేయడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన క్రీడా సామాగ్రిని అన్ని గ్రామాల క్రీడా కారులకు అందజేయడం జరిగింది. పెద్ద మొత్తం లో క్రీడా కారులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ మంజూరు చేయాలి

నవతెలంగాణ - ములుగు

రూము కిరాయిలు కట్టలేక చదువుకు దూరమవుతున్నమని, ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యద్శి టిఎల్ రవి అన్నారు.ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ మంజూరు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జాగటి వినేష్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. టిఎల్ రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ మంజూరు చేస్తామని హామీలు ఇచ్చి నెరవేర్చాలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరునాగారం, తాడువాయి ప్రాంతాల నుంచి ములుగు జిల్లా కేంద్రంలో చదువుకునే విద్యార్థులకు ఎస్సీ ఎస్ఎంఎస్ హాస్టల్ లేక విద్యార్థులు గతం నుంచి రూమ్ కిరాయిలు తీసుకొని ఉంటున్నారని అన్నారు. ఆ విద్యార్థులకు రూము రెంటు కట్టలేక తింటానికి తిండి లేక విద్యార్థులకు చదువు మార్గమధ్యలోనే ఆగిపోతుందని అన్నారు. గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు అధికారం తెలియజేసిన గాని ఇస్తానని హామీలు ఇస్తున్నారు కానీ ఇప్పటివరకు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారనీ అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఎస్సీ ఎస్ఎంఎస్ హాస్టల్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులంతా ఏకమై పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దుర్గం యుగేందర్, కోగిల బాలేశ్వర్, మందపల్లి స్వామి, కావేరి బైరస్, జాగటి రవితేజ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల సర్వే

నవతెలంగాణ - ములుగు

భారత ప్రధాన మంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో డిజిటలైజేషన్ తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను అధ్యయనం చేయడానికి ఐసిఎస్ఎస్ఆర్ ప్రాజెక్ట్ లో భాగంగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సహాయ ఆచార్యులు డాక్టర్ రావుల కష్ణ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు సాక్షి,పోపీ దేవి,రాంబాబు, ప్రశాంత్ ల బందం గురువారం ములుగు, పరిసర గ్రామీణ ప్రాంతాలలోనీ చిరు వ్యాపారులు,యువకులు, మహిళలు, రైతుల యొక్క దైనందిక జీవితంలో సామాజిక,ఆర్థిక స్థితిగతులపై సాంకేతికీకరణ ఏ మేరకు ప్రభావం చూపెడుతుందో,దాని వల్ల కలిగే లాభ,నష్టాలు, వత్తి, ఆరోగ్య, వ్యాపార,విద్య, వ్యవసాయ, సాంసతిక రంగాలలో వస్తున్న మార్పులపై అధ్యయనం చేశారు.

టీఎన్జీవోస్ మండల అధ్యక్షులుగా పాయం కిషోర్ కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

టీఎన్జీవోస్ మండల అధ్యక్షునిగా ఉపాయం కిషోర్ కుమార్ ఎన్నికైనట్లు ములుగు జిల్లా కార్యదర్శి పోలురాజు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో టీఎన్జీవోస్ మండల యూనిట్ ఎన్నిక నిర్వహించడం జరిగింది. యూనిట్ సభ్యులను పోలు రాజు వివరించారు. అధ్యక్షులుగా పాయం కిషోర్ కుమార్, కార్యదర్శిగా పిట్టల రవి, కోశాధికారి యంబూరి వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ రాజేందర్, జాయింట్ సెక్రెటరీ జి శిరీష, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం రాహుల్, పబ్లిసిటీ సెక్రటరీ సుధాకర్, ఈసి మెంబర్ ఎండి అజీజ్, ఉద్యోగస్తులను యూనిట్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వరరావు, కోశాధికారి భూక్య లాలూ నాయక్ ,



ములుగు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం చైతన్య, ప్రదీప్ మరియు ఇతర ఉద్యోగస్తులు పాల్గొన్నారు



రక్షణ చర్యలు చేపట్టాలి

● మండల వ్యవసాయధికారి సుధాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో నారుమడులకు రక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుధాకర్ తెలిపారు. యాసంగిలో చలి తీవ్రత వల్ల నారుమడుల్లో నారు ఎదుగకపోవడం, ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి కొన్నిసార్లు చనిపోవడం జరుగుతాయన్నారు. ఇందుకు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సాయంత్రం వేళలో నరుమడుల్లో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి నీటిని పెట్టాలని సూచించారు. రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వేదరు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ సిట్ లేదా కల్లాల పట్టాలతో నారుమడి మీద కప్పి మరుసటిరోజు ఉదయం తీసివేయలన్నారు. జింక్ లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడితే, జింక్ సల్ఫయిట్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకి 2 గ్రాముల కార్బెండాజిమ్,మాంకోజెబ్ మిశ్రమ మందు కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగు నుంచి కాపాడుకోవడానికి కార్పెపురాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండి మంచుతో కూడిన వాతావరణం ఉంటే అగ్గితెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజాల్ 0.6 గ్రాములు లీటర్ నీటి చొప్పున పిచికారీ చేయాలని సూచించారు.

కారోబార్, బిల్ కలెక్టర్లను పర్మినెంట్

● మంత్రి సితక్కకు జీపీ కార్మికుల వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కారోబార్‌లు,బిల్ కలెక్టర్లను పర్మినెంట్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో లో పెట్టారని, ఆమేరకు పర్మినెంట్ చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు యజ నారాయణ,ప్రధాన కార్యదర్శి ఆర్కే నాయుడు, కోశాధికారి పిల్లి యాదగిరి, కార్యదర్శి సాదుల శ్రీకాంత్ మాట్లాడారు. తాము చాలిచాలని వేతనాలతో



ఇబ్బందులకు గురివుతున్నట్లు వ
ఉన్నప్పుడు తమను గుర్తించి రెగ
ఇచ్చినట్టు తెలిపారు. ఆయన
కార్మికుల సమస్య పెండింగ్‌లో ప
చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం త
అమలు చేయాలని విజ్ఞప్తి చేశా
తెలంగాణ పంచాయతీ కారో
పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలత

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని నారాయణపురం గ్రామంలోని బీసీ కాలనీకి తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై ధర్నా చేసిన సంఘటన రేగొండ మండలం నారాయణపురం వద్ద పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై గురువారం జరిగింది. మండలంలోని నారాయణపూర్ గ్రా మంలో బీసీ కాలనీకి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఖాళీ బిందెలతో పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. రెండు నెలలుగా తమ కాలనీకి తాగునీరు సరఫరా చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి కోసం పలుమార్లు స్థానిక సర్పంచికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. గత్యంతరం లేకనే రోడ్డు ఎక్కాల్సివచ్చిందని మహిళలు అవేదన వ్యక్త పరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి



తాగునీరు సరఫరా అయ్యేలా చే
విషయంపై పంచాయతీ కార్య
సర్పంచ్ నీ పనులు చేయాలని
చేయడం లేదన్నారు. ఉన్నత అ
కొత్త మోటర్ తీసుకువచ్చి వెంట
చేస్తాన ని అన్నారు. ఈ కా
చంద్రకళ, కొత్తకొండ శోభ, కా
శ్రీవాణి, కొత్త కొండ రఘుపతి, భ
ఎండి ఫక్రుద్దీన్, ముప్పు కనకమ్మ
షాహిదా, ముప్పు రాజమ్మ, మహి

వన దేవతలకు మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ నాయ

నవతెలంగాణ -తాడ్వాయి

అసెంబ్లీ ఎన్నికలలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, భారీ మెజార్టీతో గెలుపొంది, పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణ అభివృద్ధి, మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పదవి దక్కడంతో ఏటూర్‌నాగారం కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజు వన దేవతలకు పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు శాలువాలు కప్పి వనదేవతల ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ





సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ మన ఆడబిడ్డ సీతక్కను ఓడించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నినా కెసిఆర్, కేటీర్, హరీష్ రావు, ఎమ్మెల్సీలు, ఇన్చార్జులు ములుగు లో తిష్ట వేసి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినప్పటికీ. ప్రజా

నాయకురాలు నిత్యం ప్రజల సే
గుండెల్లో చెరగని ముద్ర వేసుకు
ఆదరించి అక్కున చేర్చుకుని, బీ
తగిన గుణపాఠం చెప్పి ములు
మెజార్టీ తో గెలిపించుకున్న
కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రో
అభివద్ధి చేసి జిల్లాను ఆదర్శ
జరుగుతుందని అన్నారు. మునుప
డాక్టర్ సీతక్క మరెన్నో ఉన్నత
ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం
ఇర్సవడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్,
ఖాన్, ఎండి సులేమాన్, పి
నరసింహారావు, లాలయ్య, రాము
అంకిత్, లక్కీ సాయి, గుంపల శివ
కార్యకర్తలు తదితరులు పాల్గొన్నార

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | డిసెంబర్ 15, 2023 | www.navatelangana.com

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ -తాడ్వాయి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించిన పనులపై 14వ వింత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రేపు శనివారం ఉదయం పది గంటల నుంచి నిర్వహించినట్లు ఈజీఎస్ ఇన్చార్జి ఏపిఓ టి అనిల్ ఓ ప్రక టనలో తెలిపారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 01 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చ్ 2023 వరకు నిర్వహించిన పను లపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం పరశురాం పల్లి గ్రామానికి చెందిన పెంట పోశయ్య కుమారుడి వివాహం పరశురాంపల్లి రైతు వేదికలో జరగగా గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సతీమణి జడ్పిటిసి గండ్ర పద్మ ఈ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట గణపురం మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్. సర్పంచ్ మంజుల భాస్కర్ రావు. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. రైతు విభాగం అధ్యక్షులు సమ్మిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొడారి బాబు, సీనియర్ మండల నాయకులు నరసింహస్వామి, రామ్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.



మంత్రులకు శుభాకాంక్షలు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

సచివాలయంలో చాంబర్లలో పలువురు మంత్రులు బాధ్యతలు స్వీకరించా గా గురువారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి సీతక్క , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మర్యాదపూర్వకంగా కలిసి, వారికి పూల బొకేలు ఇచ్చి, శాలువాలు కప్పి శు భాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజర్ల అశోక్, ఇస్లావత్ దేవన్, పిప్పాల రాజేందర్, మాచర్ల సంతోష్ తదితరులు ఉన్నారు.



ప్రశ్నించే గొంతుక ఏఐటీయూసీ

- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేశ్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ప్రశ్నించే గొంతుక అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)ని గెలిపించాలని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేశ్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం భూపాల పల్లి ఏరియాలోని కేటికే ఓసి-2లో ఫిట్ సెక్రటరీ ఎండి కరిముల్లా అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా రమేశ్ హాజరై ప్రసంగించారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న బొగ్గు బ్లాక్లులు దగ్గర పడుతున్న నేపథ్యంలో కొత్త బొగ్గు బ్లాకుల అవసరం, నూతన బొగ్గు బావుల తవ్వ కాల ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అన్నారు. ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచిన తర్వాత కార్మిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ అను బంధ కార్మిక సంఘం టీబీజీకేఎస్ కార్మికులకు ఒరగబెట్టింది ఏమీ లేదని అన్నారు. ప్రైవేటీకరణను ప్రోత్సహించిందని దుయ్యబట్టారు.ఏఐటియూసిని ఆదరించి మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాతంగి రామచందర్ వైస్ ప్రెసిడెంట్,గంగసారపు శ్రీనివాస్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ, తోట రామచందర్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్, నూకల చంద్రమౌళి బ్రాంచ్ నాయకులు, పి శ్రీనివాస్, పి.నారాయణ, రామకృష్ణ, అల్లి చేరాలు, ఏ.పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతరాంపూర్ గ్రామానికి చెందిన గాజుల రాజయ్య మృతిచెందగా ఆయన కుటుంబాన్ని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ గురువారం పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రమేశ్వరావు గొట్టేముక్కులా శ్రీనివాసరావు గూడా దేవేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జంపయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు పీట్ల రంజిత్ మండల్ ఎస్టి సెల్ కార్యదర్శి మేకల పూర్ణచంధర్ సాల్వాలా రవి, కాసార్ల రాజు, రంజిత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఆ టీచర్ రిలీవ్ అయినట్లా.?.. కానట్లా ?

- మూడు నెలలుగా ఒక్క టీచరే బోధన
- అస్తవ్యస్తంగా రామారావు పల్లి పాఠశాల
- క్రమంగా పాఠశాలలో తగ్గుతున్న విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని రామరావుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ నిబంధనల కంటే తక్కువగా ఉన్నారని అబద్ధపు సమాచారం చెప్పి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న హెడ్ మాస్టర్ (టీచర్) అక్టోబర్ 3న రిలీవ్ కోసం మండల విద్యాధికారికి దరఖాస్తు చేసుకున్నట్లుగా తెలిసింది. అనుమానం వచ్చిన మండల విద్యాధికారి దేవా నాయక్ పాటశాలను సందర్శించిన నేపథ్యంలో ఎంఈఓ షాక్ అయ్యారు. పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉన్నట్లుగా తెలిసింది. వెంటనే ఆ టీచర్ రిలీవ్ ఆపాలని భూపాలపల్లి జిల్లా విద్యాధికారికి సమాచారం ఇచ్చినట్లుగా ఎంఈఓ తెలిపారు.అప్పటి నుంచి పాఠశా లలో ఉన్న టీచర్ కు ఇంచార్జి ఇవ్వక,కొత్త టీచర్ ను నియమించకపోవడంతో 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో విద్యార్థులు క్రమంగా తగ్గుతూ ప్రస్తుతం విద్యార్థులు 26 మంది చేరారు.బోధించే టీచర్ లేకపో వడంతో 14 మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల్లో చేరినట్లుగా తెలుస్తోంది.అబద్ధపు సమాచారంతో ఇటు విద్యార్థుల భవిష్యత్, అటు ప్రభుత్వాన్ని మోసం చేసిన ఆ టిచర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



తప్పుడు సమాచారం ఇచ్చింది : ఎంఈఓ దేవా నాయక్

ప్రభుత్వ నిబంధనల కన్నా రామారావు ప్రభుత్వ పాఠశాలలో 10 నుంచి 12 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని తనను రిలీవ్ చేయాలని దరఖాస్తు చేసుకోవడంతో అనుమానం వచ్చిన తాము పాఠశాలను సందర్శించగా అక్కడ 35 నుంచి 40 మంది విద్యార్థులు ఉన్నారు తప్పడు సమాచారం ఇవ్వడంతో జిల్లా విద్యాశాఖ అధికారికి రిలీవ్ అపి,చర్యలు తీసుకోవాలని చెప్పాము.

ఎంఈఓను తెలుసుకొని ఆర్డర్ ఇస్తాం : డీఈఓ రాంకుమార్

తాడిచెర్లలోని రామారావుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలపై పూర్తి సమాచారం తెలుసుకొని స్థానిక ఎంఈఓ ఆర్డర్ ఇవ్వమంటే ప్రస్తుతం ఉన్న టీచర్ కు ఆర్డర్ ఇస్తాం.

మేడారం జాతరకు 75 రూ. కోట్లు మంజూరు

- అధికారులకు సవాలుగా మారిన అభివృద్ధి పనులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

రానున్న సంవత్సరం 2024 ఫిబ్రవరిలో జరగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్లు మంజూరు చేసింది. కాగా ఈ నిధు లను జాతర పరిసర ప్రాంతాల్లో జరగాల్సిన అభివృద్ధి పనులకు నిధులను కేటాయించనున్నారు. వైద్యం ఆర్టిసి పంచాయతీరాజ్ రోడ్లు భవనాలు విద్యుత్తు ఎండోమెంట్ నీటి వసతి శానిటేషన్ పోలీస్ పశుసంవర్ధక శాఖ ఫైర్ ఇరిగేషన్ రెవెన్యూ ఇలా 21 శాఖల వారీగా అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. అయితే జాతర మరో రెండు నెలలు మాత్రమే ఉండడంతో జరగాల్సిన అభివృద్ధి పను లపై అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు నెలల క్రితమే నిధులు మంజూరు కావాల్సి ఉండగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిధులు విడుదల కాలేదు. అయితే గత సంవత్సరం జాతర పరిసరాల్లో ఒక్కొక్క షెడ్డుకు 23 లక్షలు కేటాయించి ఐదు చెట్లు నిర్మించారు. అయితే ఇటీవల వచ్చిన జంపన్న వాగువరదలకు మూడు



షెడ్లు పూర్తి నేలమట్టం అయ్యాయి. వాటి స్థానాల్లో నూతన షెడ్లు నిర్మించాల్సి ఉంటుంది .గతంలో నిర్మించిన స్నాన ఘట్టాలు కూడా వరదకు కొట్టుకుపోయాయి. తిరిగి వాటిని కూడా నిర్మించాల్సి ఉంది .ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జాతర తేదీలను పూజారుల సంఘం నిర్ణయించింది. అతి తక్కువ సమయం ఉండడంతో పనులు కూడా పూర్తి నాశరకంగా పూర్తికానున్నాయి ఉన్న తాధికారులు పాలకులు అనుక్షణం నిఘా ఉంటేనే పనుల్లో నాణ్యత ఉంటుందని పలువురు పేర్కొంటు న్నారు. ఈ పనులు ఆయా శాఖల అధికారులకు సవాల్ గా మారాయి. ఐటీడీఏ పీవో శాఖల వారీగా జరగాల్సిన పనులను అధికారులతో చర్చించనున్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు : ఎస్పీ

నవతెలంగాణ-వెంకటాపురం

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రధాన రాధాలు వెంట రూ. 12 లక్షలతో ఏర్పాటుచేసిన 70 సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలు, సీసీ కెమెరాల సామర్థ్యాన్ని పరిశీలించారు. డేటా, బ్యాకప్, కెమెరాల సామర్థ్యం, కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతా యన్నారు. ప్రధాన రహదారుల వెంట సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శుభకరం అన్నారు. మండల శివారంలోని శివాలయం వద్ద ఒకటి, దుర్గమ్మ గుడి వద్ద ఒకటి, మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రెండు మొత్తం నాలుగు (ఎన్ పి ఎం) ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్



డిటెక్టివ్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కెమెరాల ఏర్పాటుకు సీఐ బండారి కుమార్, ఆర్ అశోక్ ఎంతో కృషి చేశారన్నారు. గ్రామంలోని వ్యాపారస్తులు, గ్రామస్తులు, ప్రముఖుల సహాయ సహకారాలతో ఈ సీసీ కెమెరా ఏర్పాటు సాధ్యమైంది అన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఎటూర్‌నాగారం ఏఎస్పి సంకీర్త్, వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో మంథని నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర పరిశ్రమల,ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా తెలంగాణ సచివాలయంలో గురువారం వేద పండితుల ఆశీర్వచనంతో భాద్యతలు స్వీకరించిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీను బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



దుద్దిళ్లకు తీర్థప్రసాదాలు అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్/మహాముత్తారం

మంథని శాసన సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం నూతన సచివాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం తరపున వేద పండితులు, అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు త్రిపురారి కష్ణమూర్తి శర్మ, వేద పండితులు వైకుంఠపాండా, ముఖ్య అర్చకులు ఫణీంద్ర శర్మ మరియు వెల్ది శరత్ చంద్ర పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్ ను కలిసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ తొలి దళిత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు అసెంబ్లీ లో ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అంచెలంచెలుగా ఎదిగి స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు అభినందనల తెలిపారు. తమ తండ్రి శ్రీపాద రావు కూడా ఇదే శాసనసభలో పని చేసి ఆ చైర్‌కు ఔన్నత్యాన్ని తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గారు గుర్తుచేశారు.

దుద్దిల్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు : శ్రీను బాబు

తెలంగాణ సచివాలయంలో గురువారం నూతన సచివాలయంలో సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రిగా భాద్యతలు స్వీకరించిన శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు దుద్దిళ్ళ శ్రీను బాబు, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన పలువురు

నవతెలంగాణ-మహదేవపూర్

దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండ సురేఖని గురువారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎస్ మహేష్, అర్చకులు, సిబ్బంది మర్యా దపూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రములు, ప్రసాదములు అందజేయడం జరిగింది.

రాష్ట్రస్థాయి పోటీలకు టీఎస్ఆర్ఎస్ గురుకుల విద్యార్థినీలు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల ఇద్దరు విద్యార్థునులు రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ చింత రవీందర్ తెలిపారు. పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న పి.మనిచందన, ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎస్. అంజలి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ 14, 17 బేస్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు తొర్రూర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులిద్దరు పాల్గొననున్నట్లు కళాశా పాఠశాల పిఈటి కమల కుమారి చెప్పారు. ఉత్తమ ప్రతిభను కనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పి.మణిచందన, ఎస్.అంజలి లను ప్రిన్సిపల్ చింత రవీందర్, పిఈటి కమల కుమారి, ఉపాధ్యాయ బందం విద్యార్థునులను అభినందించి ప్రశంసించారు.

చింతనెక్కొండలో ఉచిత ఆరోగ్య పరీక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం సి ఎస్ సి,హెల్త్ కేర్ అండ్ వెల్ నెస్ సర్వీస్ ఆధ్వర్యంలో లేబర్ కార్డ్స్ ఉన్నవారికి అన్ని రకాల టెస్టులను, హెల్త్ క్యాంప్ ద్వారా హెల్త్ చేకప్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గటిక సుష్మ, ఉప సర్పంచ్ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి సరిత వార్డు సభ్యులు జీడిగట్టయ్య, మాడూరి రాజు, ఎర్రబెల్లి సరస్వతి, సంబంధిత డాక్టర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు



నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్ర పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ శాఖ మంత్రి సీతక్కని వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో గురువారం టిఎన్జిఓఎస్ నాయకులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, పూలబొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి సీతక్క మాట్లాడుతూ ఉద్యోగులు నూతన ప్రభుత్వానికి సహకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేయాలని, త్వరలోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. జిల్లా అధ్యక్షులు గజ్జల రామకిషన్ మాటాడుతూ ఉద్యోగులందరూ ప్రభుత్వానికి సహకరిస్తూ ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని అన్నారు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నదని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సహదానందం, సహాధ్యక్షులు హేమా నాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, జిల్లా నాయకులు శంకేశి రాజేష్, నాగేశ్వరరావు, ఇంద్రసేనారెడ్డి, రామకృష్ణ, చిరంజీవి, కిషన్,శ్యామ్, మధు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూ సర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జనశిక్షణ సంస్థాన్ సహకారంతో అందిస్తున్న మహిళలకు టైలరింగ్ పై ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో గురువారం జన శిక్షణ సంస్థాన్ సహకారంతో మూడు నెలల టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని నవయుగ సొసైటీ అధ్యక్షులు కోసరి గోపాల్ పాల్గొని ప్రారంభించారు. మహిళలుఆత్మవిశ్వాసం పెంచుకొని శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కు కోవాలని అన్నారు. సమాజంలో ఆదర్శంగా నిలువాలన్నారు.

ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ ప్రియాంక రెడ్డి, ఉప సర్పంచ్ బోడకంటి సురేందర్, రైతులు పెద్దిరెడ్డి దేవేందర్ రెడ్డి, క్షేత్ర సిబ్బంది హిమబిందు, సునీల్, తిరుపతి, ప్రశాంత్, ట్రైనర్ మమత, మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతిని కలిసిన ఆవుల శ్రీనివాస్



నవతెలంగాణ-నెక్కొండ

శాసనసభ ఎన్నికల లో ఘన విజయం సాధించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని నెక్కొండ మండలం రెడ్లవాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఎమ్మెల్యే దొంతి సారాధ్యంలో నెక్కొండ మండలం మరింత అభివృద్ధి పథంలో సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పల్లెవెలుగు బస్సు సౌకర్యం కల్పించండి

నవతెలంగాణ-సంగెం

మండలంలోని రాంచంద్రాపురం, లోహిత,షాపురం, కొత్త గూడెం, ఎల్గూర్‌రంగం పేట గ్రా మాలకు పల్లె వెలుగు బస్సు సౌకర్యం కల్పించాలని ఎంసీపీ ఐ పార్టీ మండల కమిటీ ఆధ్వ ర్యంలో ఆయా గ్రామాల ప్రజలతో సంతకాలు సేకరించి పోస్టుఆఫీస్ ద్వారా తెలంగాణ ఆర్టీసీ ఆర్ఎం వరంగల్‌కు పంపించినట్లు ఎంసిపిఐ మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి ఆయా గ్రామాల మహి ళలకు మాహాలక్ష్మి పథకంఅందే విధంగా ప్రభుత్వం, ఆర్టీసీ డిపార్ట్మెం ట్ బాధ్యత వహించాలన్నారు. సమ్మె చేస్తున్న తపాలా ఉ ద్యోగులకు మద్దతు ప్రకటిస్తూ వారి డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గోనెరా మచందర్, అశోక్, శ్రీనివాసు, సాంబయ్య, సోమిడి రవిలు పాల్గొన్నారు.

జనగామ బీఆర్ఎస్ అధ్యక్ష పదవి 'మారజోడు'కు దక్కేనా..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి అకాల మృతితో జడ్పీ చైర్మన్ పదవిని భర్తీ చేయాల్సి వుండగా, మరోవైపు బీఆర్ఎస్ జనగామ జిల్లా అధ్యక్ష పదవిని సైతం భర్తీ చేయాల్సి వుంది. పదవీకాలం పూర్తి కావస్తుండగా, జెడ్పీచైర్మన్ పదవిని వైస్ చైర్మన్‌నే చైర్మన్‌గా కొనసాగిస్తారా ? లేక కొత్త సభ్యుడిని జడ్పీ చైర్మన్‌గా ఎంపిక చేస్తారా ? అనేది తేలాల్సి వుంది. ఇదిలావుంటే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవిని మాత్రం పార్టీ రాష్ట్ర నాయకత్వం త్వరితగతిన భర్తీచేయాల్సి వుంది. ఇందుకు జిల్లాలో సీనియర్ నాయకులు, గతంలో జెడ్పీటీసీ సభ్యుడిగా పనిచేసిన మార జోడు రాంబాబుపేరు ప్రధానంగా వినిపిస్తుంది. ప్రస్తుతం ఆయన రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు రాంబాబు పేరునే సూచించినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.



జనగామ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవిని త్వరలోనే భర్తీ చేయడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. జనగామ జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించిన పాగాల సం పత్ రెడ్డి అకాల మరణంతో పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని త్వరితగతిన భర్తీ చేయాల్సిన అవసరం ఏర్పడింది. రాష్ట్రంలో బీఆర్ ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో జిల్లా పార్టీని నడిపించడానికి సమర్థుడైన నాయకుడిని ఎంపిక చేయడానికి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టి సారించారు. ఇందులో భాగంగానే మూడుదశాబ్దాల పాటు రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండలానికి చెందిన మారజోడు రాంబాబు పేరు ప్రధానంగా వినిపిస్తుంది.

తాజా శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో

● బీసీ నేతలకే ఛాన్స్ ...

జనగామ జిల్లాలోనే ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. మిగతా 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలే కావడం గమనార్హం.

ఈ క్రమంలో ప్రతిపక్ష పాత్రలో వున్నందు నా త్వరితగతిన పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని పార్టీ శ్రేణులను సమన్వయం చేసే సమర్థుడిని నియమించాలని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలు 'కడియం', 'పల్లా'కు అత్యంత సన్నిహితుడిగా వున్న రాంబాబు గతంలో జడ్పీటిసి సభ్యుడిగా పనిచేశారు. ఇద్దరు ఎమ్మెల్యేలతో మంచి సంబంధాలు కలిగిన రాంబాబు జిల్లా పార్టీ శ్రేణులను చక్కగా సమన్వయం చేయగలుగుతారని ఎమ్మెల్యేలు బిసి నేత అయిన మారజోడు రాంబాబు వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో 'మారజోడు' పేరు దాదాపు ఖరారైనట్టేనని తెలుస్తుంది.

బిసి నేతలకే ఛాన్స్..?

జనగామ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవిని బిసి నేతలకే ఇవ్వాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో మూడు శాసనసభ నియోజకవర్గాల్లో పాలకుర్తిలో బీఆర్ఎస్ ఓడిపోగా, స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ), జనగామ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. ఎమ్మెల్యేలు ఎస్సీ, ఓసి సామాజిక వర్గాలకు చెందిన వారు కావడంతో జిల్లా అధ్యక్ష పదవికి బిసి నేతనే ఎంపిక చేయాలని భావిస్తున్నారు. రఘునాథపల్లికి చెందిన మారజోడు రాంబాబుతో పాటు, మరో బిసి నేత, లింగాలఘనపురంకు చెందిన సేవెల్లి సంపత్ కూడా పార్టీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. 'ఆరే' సామాజిక వర్గానికి చెందిన రాంబాబుకు గతంలో జడ్పీటిసి సభ్యుడిగా పనిచేసిన అనుభవముంది. సంపత్ 'కుర్మ' సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన గతంలో చిల్పూరు దేవస్థానం చైర్మన్‌గా పనిచేశారు. ప్రజాప్రతినిధిగా పనిచేయలేదు.

అనుభవం, సమర్థతతోపాటు పార్టీ శ్రేణులను నడిపించే సత్తా, రాజకీయాల్లో మూడు దశాబ్దాల అనుభవముండడం రాంబాబుకు కలిసొచ్చే అంశం. ఏదేమైనా త్వరలోనే జనగామ బిఆర్ఎస్ అధ్యక్ష పదవిని భర్తీ చేసి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపి జిల్లాలో గట్టి ప్రతిపక్ష పాత్రను పోషించడానికి ఎమ్మెల్యేలు కసరత్తు చేస్తున్నారు.

సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



● వరంగల్ కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయ భవనాల నిర్మాణ పనులలో వేగంపెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారుల ను ఆదేశించారు. గురువారం వరంగల్ ఆజాంజాహిమిల్ గ్రౌండ్స్‌లో వరంగల్ నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పను లను కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి సమర్ధ నిర్వహణ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన సము దాయ నిర్మాణం ఫౌండేషన్ లెవెల్ పూర్తిచేసుకుని లెంటల్ లెవెల్‌కు చేరుకున్నాయని అన్నారు. మ్యాప్‌ను పరిశీలించి దాని ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

రూ.80కోట్ల వ్యయంతో కొనసాగుతున్న నిర్మాణ పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలతో త్వరితంగా పూర్తి చేయుటకు అధికారులకు పలుసూచనలు సలహాలు అందిం చామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా రెసిడెన్షియల్ క్వార్టర్స్ నిర్మించే ప్రాంతాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గీసుకొండమండలం కోనాయిమాకుల గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంపూర్తి చేసుకుని ముగింపు దశలో ఉన్న ఈవీఎం గోడౌన్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణపనులు పూర్తి చేసుకుని ముగింపు దశకుచేరుకున్నదని, ఫినిషింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అధికా రులు ఆదేశించారు.

కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఎస్ఈ నాగేందర్‌రావు, ఈఈ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వినతి



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు వారి కుటుంబాలు మొత్తం ప్రభుత్వానికి అండగా ఉండి సహకరించినారని, వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మాజీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పి.సాంబశివరావు, ఉద్యోగ సంఘాల జెఏసీ గౌరవ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, స్టేట్ ప్రెసిడెంట్ టిజిపిఎ హైదరాబాద్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఐఎన్‌టియుసి, మంచిక ప్రమోద్ కుమార్ గౌడ్ లు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి విన్నవించుకున్నారు. గురువారం హైదరాబాద్ సెక్రటేరియట్‌లో సీఎం చాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బొకేలతో తో ఘనంగా సన్మానించి ఉద్యోగుల సమస్యలపై మెమొరండాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌కి ఉద్యోగుల న్యాయమైన సమస్యలు మీద మేం ఇచ్చిన రీప్రజెంటేష్ లోని అంశాలు 90 శాతం పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలు అన్ని వెంటనే పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని ముఖ్యంగా ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న మూడు డీఏ లను వెంటనే ప్రకటించాలని, 317జి ఓ వెంటనే రద్దు చేసి నష్ట పోయిన ఉద్యోగుల ను తిరిగి వారి సొంత జిల్లాలకు బదిలీ చేసి ఆదుకోవాలని, జీవో నెం 142 రద్దు చేయాలని, అన్ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో నగదు రహిత వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ కూడా వెంటనే రెగ్యులర్ చేయాలని, రాష్ట్రం లో ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలన్నారు.

ఈ కుబేర్‌ను రద్దు చేసి జిల్లా ట్రెజరీల ద్వారానే జీత భత్యములు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సీఎం దష్టికి తీసుకువెళ్లగా ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలన్నింటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

● బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్




నవతెలంగాణ-వరంగల్

బ్యాంకర్‌లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాల యం సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం స్వానిధి పథకంలో భాగంగా ప్ర భుత్వం గతంలో బల్దియాకు సూచించిన లక్ష్యాన్ని చేరుకొని దేశం లోనే ప్రత్యేక గుర్తింపు పొందడం జరిగిందని,కార్యక్రమ కొనసాగింపుగా ఇటీవల అదనంగా మరో 6వేల మంది స్ట్రీట్ వెండర్లను గుర్తించి వారికి రుణాలు అందించాలని ఆదేశించిన నేపథ్యంలో బ్యాంకర్లు వారికి అందజేసిన నిర్దేశిత లక్ష్యాలను ఈ నెల చివరిలోగా చేరుకోవాలని, ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీల అందజేత పూర్తి చేయాలని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు దర ఖాస్తు చేసుకున్న వారి యూనిట్లు గ్రౌండ్ అయ్యేలా బ్యాంకర్ లు సహకరించాలని ఈ సందర్భంగా అదనపు కమీషనర్ బ్యాంకర్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎంహవేలీరాజు, డీపీఎం లు అనిత, సరిత, డీఎంసీ రేణుక, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లీ, బిడ్డల క్షేమానికి శిక్షణ తరగతులు

● వరంగల్ డీఎంహెచ్‌ఓ వెంకటరమణ



నవతెలంగాణ-మట్టెవాడ

బిడ్డకు జన్మనిచ్చిన ప్రతితల్లి పిల్లలకు వరం లాంటిదని తల్లి బిడ్డల క్షేమంకోసం వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ అన్నారు. జిల్లా కార్యాలయంలో ఆయన అధ్యక్షతన గర్భం సమయంలో ప్రసవాంతర కాలంలో డిప్రెషన్ ఆందోళన, హైరిస్కు ప్రోటోకాల్స్ పైన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి వారిని ఉద్దేశించి మాట్లాడారు. గర్భం దాల్చిన దగ్గర నుండి ప్రసవ అనంతరం తల్లి బిడ్డల ఆరోగ్యంతో ఉండడం, ఎటువంటి ఆందోళనకు గురికాకపోవడం, ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉన్న తల్లి ప్రసవం సుఖాంతం అవుతుందన్నారు. ఈ శిక్షణ అనంతరం ఆరోగ్య సిబ్బంది గర్భిణి రిజిస్ట్రేషన్ సమయంలో వారి మనసును అంచనా వేయాలని, ఆందోళన, చిరాకు డిప్రెషన్, విచారంగా ఉండడం పనిలో ఆసక్తి కోల్పోవడం, ఈ లక్షణాల పైన ముందస్తుగా అంచనా వేసి వారిపైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తే , మానసికరుగ్మతలు, ఆందోళన, డిప్రెషన్‌కు గురికాకుండా ఉంటారని తద్వారా తల్లి బిడ్డల ఆరోగ్యం క్షేమంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు డాక్టర్ భరత్ కుమార్, సైకియాట్రిస్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎంసిహెచ్ డాక్టర్ పద్మశ్రీ వైద్య అధికారులు, డిప్యూటీ డెమోస్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

● జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ లో పలు ప్రాంతాల్లో కొనసాగుతు న్న అభివద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు పథకాల కింద కొనసాగుతున్న అభివద్ధి పనులను క్షేత్రస్థా యిలో పరిశీలించి సమర్థవంతంగా త్వరితగతిన పూర్తి చేయుటకు అధికారులకు దిశా నిర్దేశం చేశా రు.ఈ సందర్భంగా ఆయన భద్రకాళి చెరువుపై స్మార్ట్ సిటీ పథకం కింద రూ.70 కోట్ల వ్యయంతో చేపడుతున్న బండ్ సుందరికరణ పనులను పురోగతి పరిశీలించి పాట్ వే, సైకిల్ ట్రాక్, గజిబో గ్రీనరీ తదితర పనులను వచ్చే జనవరి చివరి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పోతనరోడ్ ఆజార హాస్పిటల్ వద్ద నిర్మిస్తున్న టు వెంటే డ్రైన్ పనులను కమిషనర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. నయీమ్ నగర్ ప్రధాన వారిపై నిర్మించనున్న కల్వర్టు నిర్మాణాన్ని నేషనల్ హైవే అధికారుల సమన్వయంతో చేపట్టేలా చర్యలుతీసుకోవాలన్నారు. జవహర్‌నగర్ రూ.3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నగర్ బ్రిడ్జి పనుల పురోగతిని కూడా ఈ సందర్భంగా కమిషనర్ పరిశీలించి పనుల్లో వేగం పెంచాలన్నారు. హనుమకొండలో రూ.9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్



మార్కెట్ పరిశీలించి, ఇప్పటివరకు 50 శాతం పూర్తయ్యాయని మిగతా పనులను పూర్తి చేయాలన్నారు. ఖాజీపేట, ఎన్ఐటీ జంక్షన్‌లను ఈ సందర్భంగా కమిషనర్ పరిశీలించి జంక్షన్ల విస్తరణకు వెంటనే చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట బల్దియా ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణా రావు, సీహెచ్ఓ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాజయ్య, శ్రీనివాస రావు, సంజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ధర్నా

నవతెలంగాణ-రాయపర్తి

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు ధర్నా చేపట్టిన ఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన కథనం మేరకు మండలంలోని జయరాంతండా గ్రామపంచాయతీ పరిధిలోని సుక్య తండాకు చెందిన గుగులోత్ సావిత్రి (23)ని బాలునాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గోప్యతండాకు చెందిన భూక్య ప్రతాప్ ప్రేమిస్తున్నా పెళ్లిచేసుకుంటా అని నమ్మబలికి మోసం చేశాడంటూ ప్రతాప్ ఇంటి ముందు కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపట్టిందని వి వరించారు. ప్రతాప్ కుటుంబసభ్యులుసైతం గతంలో సావిత్రితో పెళ్లి విషయంలో సానుకూలంగా స్పందించి ప్రస్తుతం ముఖం చాటేస్తున్నా రని తెలిపారు. సావిత్రి-ప్రతాప్ ప్రేమ పెళ్లి వ్యవహారంలో ప్రతాప్ తండాకు చెందిన కొందరు పెద్దమనుషులు విషయాన్ని కొలిక్కి రాకుండా స్వార్థపూరితంగా వ్యవహరి స్తున్నారని పేర్కొన్నారు.



ఇందులో కొంత మం ది గ్రామసర్పంచులు కూడా ఉన్నారంటూ వాపోయారు. తనకు న్యా యం జరిగేంత వరకు ఆందోళనను విరమించనని స్పష్టం చేశారు.

ప్లాస్టిక్ నివారణ అందరి బాధ్యత



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్లాస్టిక్ నివారణ అందరి బాధ్యత అని ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వతగిరిరాజు అన్నారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన మా సోషల్ఆక్టివిటీస్ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ-ప్లాస్టిక్ నివారణ అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ అందరూ తమకు తా ముగా స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించినప్పుడే పర్యావరణం పై రక్షింబడుతుందని ,ప్లాస్టిక్ పెను భూతం లాంటిదని దాని వినియోగం వల్ల ఎన్నో అనర్ధాలు జరుగుతాయని తెలిపారు.

మా సోషల్ సర్వీస్ జనరల్ సెక్రెటరీ శివప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా కాటన్ బ్యాగులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మెడ యాదగిరి, వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వాలంబనతోనే మహిళా సాధికారత



నవతెలంగాణ-దామెర

మండలంలోని సింగరాజుపల్లిలో జనశిక్షణ సంస్థాన్వారి సహకారంతో సిరి గ్రామైక్య సంఘం ప్రోత్సాహంతో మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనశిక్షణా సంస్థ జిల్లా పీడీ కాజా మోహినుద్దీన్ హాజరై శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు నైపుణ్యాభివద్ధి శిక్షణ పొంది ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే విధంగా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని ఆర్థిక స్వావలంబన ద్వారానే మహిళల సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళలు అభివద్ధి చెందుతూనే కుటుంబం, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి, జేఎస్ ఎస్ కో-ఆర్డినేటర్స్ తిరుపతి, రాజు, సుజిత్, వినీల, సరిత, అంగన్వాడి టీచర్ వాని, ఆశా వర్కర్ రమాదేవి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

17న త్రినగరిలో మెగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ- హన్మకొండ

ఈ నెల 17న జరిగే 11వ త్రినగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని వరంగల్ బిషప్ ఉడుముల బాల విజ్ఞప్తి చేశారు. గురువారం వరంగల్ ప్రెస్ క్లబ్లో మెగా క్రిస్మస్ వేడుకల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం బిషప్ ఉడుముల బాల మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా త్రినగర ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలను విజయవంతంగా జరుపుతున్నామని ఈసారి 11 వ త్రినగర మెగా ఐక్యమెగా క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం సంఘాలకు అతీతంగా అందరు క్రైస్తవులు ఒకచోట చేరి ఈ లోకానికి పాపుల రక్షణార్థం జన్మించిన బాల యేసును ఆరాధించుట, దేవుని స్తుతించి కృతజ్ఞతలు తెలుపుతూ కీర్తించుట, ఒకే హదయంతో ఒకేరీతిగా దేవునిస్తుతించి ఆరాధించడం కొరకు అదే విధంగా క్రీస్తు జయంతి పండుగను కొనియాడుతూ ఆ పండుగ ఆనందాన్ని పంచుకొనుట కొరకు ప్రధానఉద్దేశంగా ఈ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ఈనెల 17న పునీత అంతోని వారి కళా పుణ్యక్షేత్రం ఫాతిమా నగర్ లో నిర్వహించబడుతున్న ఈ పండుగకు త్రినగరంలో (హన్మకొండ, వరంగల్, ఖాజీపేట) ఉన్న అన్ని క్రైస్తవ సంఘాల బిషప్స్ పాస్టర్లు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొని ప్రార్థిస్తారని తెలిపారు. ఈ పండుగను పురస్కరించుకుని పాటల పోటీలు కొరియోగ్రఫీ, క్విజ్,షార్ట్ స్కీ తదితర పోటీలు నిర్వహిస్తామని 17వ తేదీన జరిగే క్రిస్మస్ వేడుకల్లో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని అన్నారు. అలాగే మెగా ఐక్య క్రిస్మస్ వేడుకల్లో క్రోల్ సింగింగ్,నత్యాలు, అతిథుల సందేశాలు ఉంటాయని త్రినగర క్రైస్తవ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో దేవుణ్ణి ఆరాధించి ఆశీర్వాదాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిషప్ డానియల్, బిషప్ మార్కం దేయ, బిషప్ జాన్ మార్క్, ఫాదర్ కమల్, అనుకిరన్,పాస్టర్ జోష్వ,పాస్టర్ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

సుబేదారి : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వముచే నిర్వహించబడు క్రిస్మస్ వేడుకల కార్యక్రమములో ఎంపిక చేయబడిన అర్హులయిన క్రైస్తవ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వముచే గౌరవ సత్కారము పొందుట కొరకు, అర్హులయిన క్రైస్తవ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి మేన శ్రీను వెల్లడించారు.

సామాజిక సేవారంగం,విశిష్టమైన వైద్యసేవలు, విద్య బోధన, సాహిత్యం, కళలు, మరియు క్రీడా రంగాలలో 10 సంవత్సరాల పైబడి విశేషమైన సేవలు అందించిన క్రైస్తవులు, విద్య సామాజిక సేవా రంగాలలో 30 సం ల సేవ చేస్తూ ఉన్నటువంటి క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం అందుకొనుటకు అర్హులు. దరఖాస్తు చేయగోరు అభ్యర్థు లు, సంస్థలు తమ నామినేషన్ నిర్ణీత నమూనాలో పంపుటకు తమ తమ సంబందిత జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కి ఈ నెల15 లోగా తమ దరఖాస్తులను అందజేయవలెనని ఆయన తెలిపారు. నామినేషన్లు www.tscmfc.in నందు గాని లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, హనుమకొండ జల్లా కార్యాలయము నందు గాని లేదా తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సహాయ సంస్థ, గహకల్ప, బిల్డింగ్ 2 వ అంతస్తు, ఎమ్ జె రోడ్ నాంపల్లి, హైద్రాబాద్ నుండి గాని పొందవచ్చును.

ఇతర వివరములకొరకు 040-23391067 నెంబరుకు ఫోను చేయవచ్చునని ఆయన తెలిపారు.

సైన్స్ ఫెయిర్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-శాయంపేట

మడికొండలోని సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీలో నిర్వహించిన జోనల్ స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో శాయంపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్ కు తతీయ బహుమతి లభించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిణి దేవి తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ఆరు జిల్లాల నుండి 60 పాఠశాలలు, 120 ఎగ్జిబిట్స్ ప్రదర్శించినట్లు తెలిపారు. శాయంపేట విద్యార్థులు ప్రదర్శించిన పర్యావరణ సమస్యలు పరిష్కారం అనే అంశంపై కాలుష్య నివారణ యంత్రం అనే ఎగ్జిబిట్ ప్రదర్శించగా, తతీయ బహుమతి లభించినట్లు తెలిపారు. గైడ్ టీచర్ వసంత, ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులను హెచ్ఎం సుభాషిణి దేవి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. శ్రీనివాస్తో పాటు 1999-2000 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అతని ఆర్థిక పరిస్థితిని గుర్తించి రూ.38వేలు జమ చేశారు. గురువారం శ్రీనివాస్ కూతురు నేహా పేరు మీద పోస్ట్ ఆఫీస్లో ఫిక్స్ డిపాజిట్ చేసిబాండ్లను అతని కుటుంబ సభ్యులకు అందించి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్, మార్త సుమన్, శ్రీనివాస్, బాసాని రవి, భాస్కర్, గుండు రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

విశ్వబ్రాహ్మణ సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేదలను ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లాల్కోట వెంకటాచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో మంత్రి కొండా సురేఖ క్యాంపుకార్యాలయంలో గురువారం విశ్వ బ్రాహ్మణ సంఘం విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల వాడ మదన్మోహన్, రాష్ట్ర కార్యదర్శి బొల్లేటి కృష్ణమాచారి,రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందచారి, జిల్లా ఉపాధ్యక్షుడు వినుకొండ శంకరాచారిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

గృహలక్ష్మి ఇళ్ల నిర్మాణాల పరిశీలన



నవతెలంగాణ-ఆత్మకూరు

ఇటీవల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులు కొత్తగా నిర్మించుకున్న ఇళ్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు పర్యటించి పరిశీలించారు. ఈ మేరకు మండలంలోని కొత్తగట్టు, తిరుమలగిరి, కామారం, చౌళ్లపల్లి, గ్రామాల్లోని 13గృహలక్ష్మి ఇళ్లను మండల ప్రత్యేక అధికారి జి.రాంరెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిపరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల వద్ద ఉన్న స్థలానికి సంబంధించిన పత్రాలు గృహానికి సంబంధించిన ఫోటోలను సేకరించారు. సేకరించిన సమాచారాన్ని గృహనిర్మాణ శాఖకు జిల్లా కలెక్టర్కి సమర్పించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉపాధిహామీ ఉద్యోగులు



నవతెలంగాణ-నడికూడ

పరకాల శాసన సభ్యులుగా నూతనంగా గెలుపొందిన రేవూరి ప్రకాష్ రెడ్డిని బుధవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడికూడ, పరకాల మండలాల ఉపాధిహామీ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి పరకాల నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఏలు కుసుమ రాధిక, డీఈవోలు రఘుపతి, దర్శన్, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు మేకల రవి, పరకాల మండల అధ్యక్షురాలు గడ్డం కోమల, జిల్లా ఉపాధ్యక్షులు సిలువేరు బాబు, ఫీల్డ్అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థుల కిసాన్ అవగాహన సదస్సు

నవతెలంగాణ-నడికూడ

ఎస్ఆర్ యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ నాలుగవ సంవత్సర వ్యవసాయ విద్యార్థులు మండలంలోని కౌకొండలో కిసాన్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ వ్యవసాయ ప్రదర్శనలో విద్యార్థులు సేంద్రియ ఎరువుల, వివిధ గింజల రకాలు, జీవ ఎరువులు, పచ్చిఎరువు పంటలు, వ్యవసాయ అమలు నమూనాలు, గ్రీన్హౌస్ నిర్మాణాలు ప్రదర్శించి వ్యవసాయ విద్యార్థులు రైతులకు ఈప్రదర్శన ద్వారా ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆర్.భరత్, ఎండీ.అఫ్జల్, ఎండీ.అర్బాజ్, జి.సంపత్, జి.ఇన్నొంట్ జేవియర్, జె.రోహిత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుల పోషణ చట్టంపై ఎమ్మెల్యేలు స్పందించాలి



నవతెలంగాణ-మట్టెవాడ

వృద్ధుల పోషణ చట్టంపై నూతన ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యేలు స్పందించాలని కోరుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి, ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి విద్యారణ్యపురి గోపాలపురం హనుమ కొండ జిల్లా ఉభయ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభకు ఎన్నికైన వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, నర్సంపేట, పరకాల శాసనసభ్యులు నాయిని రాజేందర్రెడ్డి, కేఆర్.నాగరాజు, రేవూరి ప్రకాష్రెడ్డి, దొంతి మాధవరెడ్డిలను మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలతో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతినిధి వర్గంలో దామర నర్సయ్య, అధ్యక్షులు ఆర్టీడీ డీఎస్పీ నాగులగాం నరసయ్యలు మాట్లాడుతూ తల్లిదండ్రులు వద్దుల పోషణ సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 వినియోగదారుల రక్షణచట్టం 2019అమలులో సహకరించాలని అన్నారు. మాలక్ష్యం వృద్ధులను గౌరవిద్దాం వినియోగదారుడే రారాజు అను నినాదాలతో ముందుకు సాగుతున్న మా ఉద్యమానికి స్వచ్ఛంద సంస్థలకు సహాయ సహకారాలు అందించాలని ప్రతినిధి వర్గం కోరారు. తమ వంతు సహకారం అందిస్తామని సానుకూలంగా శాసనసభ్యులు స్పందించారని ప్రతినిధి వర్గంలో ఉపాధ్యక్షులు కజాంపురం, దామోదర్, సి డబ్ల్యూ సి మెంబర్ తేరాల యుగంధర్, కార్యదర్శి గోకారపు రాజేందర్, గంటి సాంబయ్య, గంగారపు యాదగిరి, పిట్టల సాంబయ్య, వర్దిల్లి మల్హల్ రావు, రాజమౌళి , వెలుదండి శ్రీనివాస్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, తేరాల యుగంధర్ సంస్థ ప్రతినిధులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

స్పీకర్కు ఎమ్మెల్యే రేవూరి శుభాకాంక్షలు



నవతెలంగాణ-డెస్క్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నూతన శాసనసభా పతి గడ్డం శివప్రసాద్కు గురు వారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర మూడవ శాసనసభాపతి గడ్డం శివకుమార్ ఆశీస్సులు కావడంతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ శాసనసభ కార్యకలాపాలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు.

ఈ- వ్యర్థ పదార్థాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-డెస్క్

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్అండ్నాలెడ్జ్ ప్రాంతీయ అధికారి మామిడి రామ కృష్ణ ఆధ్వర్యంలో ఈ-వ్యర్థ పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోష్కుమార్ పాల్గొని మాట్లాడుతూ టెక్నాలజీ, సాంకేతిక పరికరాల వినియోగం పెరిగిన నేపథ్యంలో కాలుష్య నివారణ చర్యలకు ఈ వ్యర్థపదార్థాల నిర్వహణ చాలా ముఖ్యమైనన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని అన్నారు. అదేవిధంగా ట్రైనీ రిసోర్స్ పర్సన్ పి.సుప్రియ మాట్లాడుతూ వివిధ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాల నిర్వహణ విధివిధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అరుణ, అధ్యాపకులు డాక్టర్ ఇందిరా, డాక్టర్ సుభాషిని, డాక్టర్ ఓదెల్,డాక్టర్ అనిల్ కుమార్, స్వప్నఅశోక్,రవికుమార్, సంజయ్ కుమార్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ముంజాల సమ్మయ్య గురువారం మృతి చెందగా పర్వతగిరి సొసైటీ చైర్మెన్ ఎం.మనోజ్కుమార్ గౌడ్, వైస్ఎంపీపీ రాజేశ్వర్రావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రంగుకుమార్,నాయకులు చిరుత విజయ్, బొట్ల మధు, ముదురుకోళ్ల రాజు, చిరుత రాజు తదితరులు వారి వెంట ఉన్నారు. మండల కేంద్రంలోని మున్నా(సైకిల్ షాప్)కుమారుడు యాకుబ్ పాషా ఇటీవల నిమ్స్ ఆస్పత్రిలో కాలేయమార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని వరంగల్ లోని శంభుని పేటలో తమ బంధువుల ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ మజీద్ కమిటీ నాయకులు ముజమ్మిల్, సుభాన్లతో కలిసి పరామర్శించారు.

ర్యాగింగ్ చేసి జీవితాలు నాశనం చేసుకోవద్దు : ఏసీపీ





నవతెలంగాణ-మట్టెవాడ

ర్యాగింగ్ భూతంతో జీవితాలను నాశనం చేసుకోవద్దని వరంగల్ ఏసిపి బోనాల కిషన్ అన్నారు. గురువారం కాకతీయ మెడికల్ కళాశాల లోని ఫస్ట్ ఇయర్ వైద్య విద్యార్థులకు కెఎంసి ప్రిన్సిపల్ దివ్వెల మోహన్ దాస్ తో కలిసి ర్యాగింగ్ , సామాజిక బాధ్యతపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యవృత్తి తీసుకున్న వారు బాధ్యతతో నడుచుకోవాలని తోటి విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ అనేది ఒక భూతంలా తయారైందని, ర్యాగింగ్ చేసి ఇతరులను బాధపెట్టి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ర్యాగింగ్చేసి విలువైన భవిష్యత్తును నాశనం చేసుకున్నా ఎంతో మంది విద్యార్థులను మనము కళ్ళముందు చూసామని అది గమనించి ఎవరు ర్యాగింగ్ జోలికి వెళ్లవద్దన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేసినట్లు తెలిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. రాగింగ్ చేస్తున్నా వారి వివరాలను పోలీసులకు తెలియజేయాలని వైద్య విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ సిఐ ఎస్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



నవతెలంగాణ-డెస్క్

రానున్న పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ బూత్ల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక చొరవ చూపాలని డివిజన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆర్డీవో శ్రీనివాస్ ను కోరారు. గురువారం పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్ అధ్యక్షతన త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలపై సమీక్ష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో డివిజన్ పరిధిలోని కొన్ని పోలింగ్ బూత్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేవని, కొన్ని పోలింగ్ బూతులు ఓటర్లకు ఇబ్బంది కలిగించేలా ఉన్నాయని అలాంటివి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మార్చాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. అదే విధంగా ఎన్నికల పట్ల సమర్థవంతమైన గణనను , నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకు లు మడికొండ శీను, మార్త బిక్షపతి, ఎల్తూరి శ్రీనివాస్ మండలాల తాసిల్దార్లు, ఎన్నికల నిర్వహణ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

అధికారులు మారినా బోర్డులు మార్చని కార్యదర్శులు



నవతెలంగాణ-భీమదేవరపల్లి

అధికారులు బదిలీపై వెళ్లి రెండేళ్లు గడుస్తున్నా పంచాయతీ కార్యాలయాల సమాచార హక్కు చట్టం బోర్డులపై పాత అధికారుల పేర్లు ఉండడంతో సమాచారం కోసం గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బొల్లోనిపల్లి రాంనగర్ గ్రామపంచాయతీల ఎదుట సమాచారం హక్కు చట్టం బోర్డులపై పాత అధికారుల పేర్లు ఉన్నాయి. కొత్త అధికారులు వచ్చి రెండేళ్ల గడుస్తున్న బోర్డులు మార్చకుండా ఉండడం అనేది సర్పంచులు పంచాయతి కార్యదర్శుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. బొల్లోనిపల్లి గ్రామపంచాయతీ సమాచార హక్కు చట్టం బోర్డుపై ప్రజా సమాచార అధికారి పేరు లేదు, సహాయ ప్రజా సమాచార అధికారి టి.అనిత బదిలీపై వెళ్లారు. కొత్త అధికారి పేరు రాయలేదు రాంనగర్ గ్రామ పంచాయతీ సమాచార హక్కుచట్టం బోర్డుపై ప్రజాసమాచార అధికారి ఎల్.భాస్కర్గా రాయబడి ఉంది. భాస్కర్ గతంలో ఎంపీఓగా పనిచేసి బదిలీపై వేరే మండలానికి, సహాయ ప్రజా సమాచార అధికారి డి.వేణుగోపాల్ రెడ్డి ఇతర గ్రామానికి బదిలీ అయ్యారు. కానీ కొత్త అధికారుల పేర్లు నేటికీ రాయలేదు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్లు, కార్యదర్శుల లోటుపాట్లు ఉండడం వల్లనే బోర్డులు మార్చడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు

నేడు ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు నేడు ములుగు రోడ్, ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్లోని జిల్లా ఉపాధి కల్పన కార్యలయంలో ఉదయం 11 గంటలకు జాబ్ మేలా నిర్వహించనున్నట్లు డీఈవో ఎం.మల్లయ్య తెలిపారు. హనుమకొండ ములుగు రోడ్డులో మారుతి సుజికి షోరూమ్ నందు 50 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడునని డిఈవో తెలిపారు. డ్రైవర్, టెక్నీషియన్, టీమ్ లీడర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, టెలి కాలర్ ఉద్యోగాలు కలవు అని తెలిపారు. ఐటిఐ, ఇంటర్, ఎని డిగ్రీ, ఎంబీఎ, బ్యాడ్జి లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అబ్యర్థుల వయసు 18 -35 ఏళ్ల నిరుద్యోగ యువతీయువకులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు నెం. 9848895937 లో సంప్రదించలన్నారు.

ద్విచక్ర వాహనం, విద్యుత్ మోటర్ల అపహరణ

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని గుర్రం కిరణ్ గౌడ్ ఇంటిని ఇదివరకు బ్రాండ్ షాప్ కు కిరాయికి ఇవ్వగా ఇటీవల కొత్త షాపులు ఓపెన్ కావడంతో పాత బ్రాందీషాప్ వారు ఆ ఇంటిని ఖాళీ చేయడంతో ఇంటికి తాళం వేశారు. ఇంటి వరండాలో ఏపీ 36 ఏడి 5310 గల హీరో హోండా బైక్, అలాగే రెండు కరెంటు మోటర్లు ఉండగా ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వాటిని దొంగలించినట్లు కిరణ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కమలాపూర్

రోడ్డు ప్రమాదంలో జరిగి ఒకరికి తీవ్ర గాయాలు సంఘటన చోటు చేసుకుంది. గురువారం మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన నర్మేట క్రాంతి కుమార్ గూడూరు నుండి హనుమకొండ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, కోతి అడ్డురావడంతో ప్రమాదం జరిగినది. బైక్ పై నుండి పడిన క్రాంతి కుమార్ కి తీవ్ర గాయాలయ్యాయి. అంబులెన్స్ కు ఫోన్ చేసిన సరైన సమయంలో రాక పోవడంతో అటు వైపుగా వెళ్తున్న బైరి నరేష్ అతని వెహికల్ లో కమలాపూర్ ఆసుపత్రికి తరలించారు. కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు. వారి సూచన మేరకు 108 అంబులెన్స్ ద్వారా క్రాంతి కుమార్ నీ, హనుమకొండకు ఆసుపత్రికి తరలించారు.

ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త బైరి నరేష్ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో 30 పడకల ఆసుపత్రి ఇది,గత ప్రభుత్వాలు ఆసుపత్రి బిల్డింగులు మాత్రమే నిర్మించారు. అందులో వైద్యులను నియమించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఒకపేషెంట్ ఆక్సిడెంట్ అయి ఆసుపత్రికి వస్తే ఒక అర గంట కూడా ఆపలేని పరిస్థితి ఈ ఆస్పత్రిలో నెలకొన్నది. పెయిన్ కిల్లర్, ఒక ఇంజక్షన్ ఇచ్చి,పెద్ద ఆస్పత్రికి తీసుకు వెళ్ళమంటున్న డాక్టర్లు, అటువంటప్పుడు ఇంత పెద్ద ఆసుపత్రి కట్టడం ఎందుకు? పేరుకే 30 పడకల ఆసుపత్రిగా మిగిలిపోవాలా! పేషంట్ కి సరైన రోగ నివారణ చర్యలు తీసుకోలేనప్పుడు, కేవలం మందు బిళ్ళలు ఇచ్చి పంపే ఆసుపత్రి గానే మిగిలి పోవాలా అని అన్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం పూర్తిస్థాయి వైద్యులను నియమించి, ప్రజలకు మెరుగైన వైద్యం, ఉచిత వైద్యం అందేలా చూడాలని కోరినారు.

బిగాస్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు సెంటర్లో రుక్మాల ఎంటర్ప్రైజెస్ ప్రతినిధుల ఆధ్వర్యంలో 'బిగాస్' ఎలక్ట్రిక్ బైక్ షోరూం గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రుక్మాల ఎంటర్ప్రైజెస్ ప్రతినిధులు మాట్లా డుతూ వినియో గదారులకు నాణ్యమైన సేవలు అందించాలని, రానున్న కాలంలో పెట్రోల్తో నడిచే బైక్ల ను కొనలేని పరిస్థితి వస్తుందన్నారు. ఈ క్రమంలో పర్యావరణం కాలుష్యం కాకుండా ఉండానికి ఎలక్ట్రిక్ బైక్లు ఎంతో ఉపకరిస్తాయనన్నారు. ఈ కార్యక్రమంలో బిగాస్ షో రూం నిర్వాహకులు ముంజాల సన్నీ, బోయినపల్లి ప్రమోద్, బోనగిరి దుర్గేష్, కొత్తపెల్లి రాకేష్, దండం పెళ్లి సతీష్, ప సునూరి వినీష్, జంగిలి భా స్కర్, నీరటి శేఖర్ , ప్రశాంత్, రంజిత్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

7

జనగామ

శుక్రవారం | డిసెంబర్ 15, 2023 | www.navatelangana.com

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ



రాష్ట్ర రోడ్లు, భవనాలు అండ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాదులోని సెక్రెటరీ మంత్రిని కొమ్మూరు ప్రతాపరెడ్డి శాలువాతో సన్మానించి అభి నందనలు తెలిపారు. అనంతరం జనగామ జిల్లా లోని పరిస్థితుల్లో తో పాటు పలు అంశాలపై మాట్లాడారు.

ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



తెలంగాణలో రెండో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. గురు వారం సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసి సమక్షంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ శాసన సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు.



కోడూరులో కాంగ్రెస్ సమీక్ష సమావేశం

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి

రఘునాథ్‌పల్లి మండలంకోడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలు, రాబోయే సర్పంచ్ ,ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపీ ఎలక్షన్లో ఎలా మెజార్టీ స్థానాలు సాధించాలని, అందుకుగాను కార్యకర్తలు కృషి చేయవలసి ఉంటుందని తెలిపారు. అలాగేగురువారం టిఆర్ఎస్ పార్టీ నుండి 10 కుటుంబాలు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత తొమ్మిది ఏళ్ల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతులకు రుణమాఫీ ,లాంటివి చేయకపోగా 100 రోజుల్లో చేస్తానన్న పథకాలను బిఆర్ఎస్ నాయకులు వారం రోజులకే తమ అధికార దాహాన్ని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ఎలక్షన్ల ముందే 100 రోజులలో ఆరుగ్యారంటీలు అమలు చేస్తామని చెప్పడం జరిగిందని, కేవలం రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన వారందరికీ పది లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్, మేకల నరేందర్, బానోత్ భిక్షపతినాయక్, అరవింద్‌రెడ్డి, కావటి భాస్కర్ యాదవ్, నీలం యువరాజ్ సట్ల యాకమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంజయ్య, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వైద్య సేవలు

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు వైద్యసేవలను అందిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానికంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలో విద్యార్థులకు స్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలో గుర్తించిన టంగు టై (నాలుక అతుక్కొని ఉన్న) కేసులను మల్లీశ్వరి, సజన, షామీర్, ఉషశ్రీలకు ఉచితంగా ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, జిల్లా ఎమునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, ఆర్బిఎస్కే మోడల్ ఆఫీసర్ డాక్టర్ రజిని, ఫార్మసిస్టు సాయికుమార్, వైద్య సిబ్బంది అనూష, సరిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శస్త్ర చికిత్సలు



నవతెలంగాణ-జనగామ

వివిధ పాఠశాలలలో గుర్తించిన టంగ్‌టై (నాలుక అతుక్కొని) ఉన్న విద్యార్థులకు శాస్త్ర చికిత్స నిర్వహించినట్లు జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారి డా.ప్రశాంత్ తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో గుర్తించిన టంగ్ టై (నాలుక అతుక్కొని) ఉన్న కేసులను గురువారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మల్లేశ్వరి, సజన, ఎం. షామీర్, ఉషశ్రీ లకు ఉచితంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో (ఆర్‌బిఎస్‌కే) భాగంగా అంగన్‌వాడీ, పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు వైద్య సేవల అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, ఆర్‌బిఎస్‌కే నోడల్ ఆఫీసర్ డాక్టర్ రజిని, ఫార్మసిస్టు సాయికుమార్, వైద్య సిబ్బంది అనుష, సరితలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్‌లో టీయూటీఎఫ్ బాధ్యుల చేరిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఉపాధ్యాయసమస్యల పరిష్కారంలో విద్యారంగ వికాసం కోసం రాష్ట్రంలో ఛాంపియన్ ఉపాధ్యాయ సంఘంగా పనిచేస్తున్న టీఎస్ యూటీఎఫ్ విధానాలు నచ్చి కలిసి పనిచేయాలని భావించి టీయూటీఎఫ్‌ను వీడి టీఎస్ యూటీఎఫ్ లో చేరుతున్నట్టు లింగాల ఘనపురం టీయూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పోట్టబత్తిని భాస్కర్, లక్ష్మణ్ గౌడ్‌లు తెలిపారు. గురువారం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య సమక్షంలో టీఎస్ యూటీఎఫ్‌లో చేరారు. జంగయ్య మాట్లాడుతూ నిజాయితీగా నిబద్ధతతో పనిచేసేవారికి సంఘం ఎప్పుడు ఆహ్వానం పలుకుతుందని వారిని అభినందించారు. భాస్కర్, లక్ష్మణ్‌గౌడ్‌లు మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ బలోపేతం కోసం కృషి చేస్తామని, మాత సంఘంలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కృష్ణ, మాధవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జబర్దస్త్ ఆర్టిస్ట్‌ల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన ఎదునూరి. శ్రీనివాస్ కుమార్తెలు నిఖిల, అఖిల లకు జబర్దస్త్ ఆర్టిస్టులు నూకరాజ్, ఆసియాలు మానవతా ధృక్పథంతో వారికి అండగా గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. పాఠశాల కు వెళ్లేందుకు సైకిల్ ను కొనియడం తోపాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గట్టగల్ల శ్రీవారి, నాయకులు ఎదునూరి వీరయ్య, నల్ల సుదీర్, గట్టగల్ల అనిల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల (171) ను ప్రారంభించి, సహకార శాఖ, ఐకెపి ఆధ్వర్యంలో ఇప్పటివరకు 73821.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, 118 కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు లక్ష్యాలను పూర్తి చేశామని, మిగతా 53 కేంద్రాల ద్వారా ఇంకా జిల్లాలో 3627 టన్నుల ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వింటర్ వెంటనే కొనుగోలు చేసి ఓపిఎంఎస్ లో రైతుల కొనుగోళ్ల వివరాలు నమోదు చేసి, రైతులకు డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిఎంఆర్ ఖరీఫ్ వానాకాలం సీజన్లో 90 శాతం, రబీ సీజన్లో 26% లక్ష్యం పూర్తి చేశామని, మిగిలిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుహాసిని, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి, డిఆర్డిఓ ఏపిడి నరోద్దీన్, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, డి సి ఓ రాజేందర్ రెడ్డి, డిటి శ్రీనివాస్, ఏపీఎం రాజేంద్రప్రసాద్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్పీకర్ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి





తెలంగాణ శాస నసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝూన్సీరెడ్డిలు గురువారం హైదరాబాదులో కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి, తో ఝూన్సీ రెడ్డిలు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రత్యేక చరిత్ర ఉందని, గత 15 సంవత్సరాలుగా పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్లు పూర్తి కాకపోవడంతో ప్రజలు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు లేక విద్యార్థిని, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమ స్యలను పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటాను: మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-దేవరుప్పుల



కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దు అండగా ఉంటానని పంచాయతీ రాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని తిరుమలగార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ఎవరైనా నాయకులను, కార్యకర్తలని కాంగ్రెస్ పార్టీ వారు ఇబ్బంది పెడితే నేను అండగా ఉండి కాపాడుకుంటానన్నారు. ఎన్నికల తరువాత నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, నియోజకవర్గ ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని, పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దని, పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పదవీలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాలలో అండగా ఉంటానని ఆయన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, నాయకులు కొల్లూరు సోమయ్య, చింత రవి, రమేష్‌రెడ్డి, అనంతోజు కృష్ణమూర్తి, సుడిగెల హనుమంతు, కాశబోయిన మల్లేష్, వివిధ గ్రామాల ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి



టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

నవతెలంగాణ-జనగామ

విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు నూతన ప్రభుత్వం చొరవచూపాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదోన్నతులలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల అభినందన సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని కోరారు. నూతన ప్రభుత్వం పైన విద్యారంగ భవిష్యత్తు ఆధారపడిఉందన్నారు. విద్యారంగంపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బాగుకొరకు చర్యలు చేపట్టాలని, దానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించాలని కోరారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా సీపీఎస్ విధానాన్ని రద్దు పరిచి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, కోర్టుకేసుల వల్ల ఆగిపోయిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియల్లో ప్రభుత్వం చొరవచూపి కొనసాగించాలన్నారు. పదోన్నతుల ద్వారా ఏర్పడిన ఖాళీలను డీఎస్సీ ద్వారా నియామకం చేపట్టాలన్నారు. వచ్చే సంవత్సరం నుండి పదవీ విరమణలు వుంటాయని దానితో మరిన్ని ఖాళీలు ఏర్పడి విద్యారంగం మరింతగా సంక్షోభానికి గురౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పటి నుండే నియామకాలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. అంతకు ముందు జిహెచ్ఎం లుగా పదోన్నతులు పొందిన సిహెచ్ నర్సింహులు, టి. ఉప్పలయ్యలను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శులు కృష్ణ, మాధవి, శ్రీహరి, వివిధ మండలాల బాధ్యులు కనకయ్య, శ్రీనివాస్, ఆగయ్య, ఉప్పలయ్య, గోవర్ధన్‌రెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి రూ.6 లక్షల 40 వేల ఆదాయం





నవతెలంగాణ-పాలకుర్తి

వల్మిడి శ్రీసీతారా మ చంద్రస్వామి ఆలయంలో 2023-2024 సంవత్సరం కొ బ్బరికాయలు, పూజా ద్రవ్య ములు, లడ్డు పులిహోర ప్రసా దం అమ్ము కొను హక్కు బ హిం ంగ వేలం పాట ద్వారా రూ. 6లక్షల 40 వేలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ. బి.లక్ష్మీ ప్రసన్న తెలిపారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈసందర్భంగా ఈఓ మాట్లాడారు. కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే వేలం పాట ద్వారా రూ.3,11,000, లక్షలు, లడ్డు పులిహోర ప్రసాదం అమ్ముకొను హక్కు బహిరంగ వేలం పాట ద్వారా రూ.3,29,000 హెచ్చు పాట పాడి వల్మిడి గ్రామానికి చెందిన తాళ్ల సోమనారాయణ హక్కు దక్కించుకున్నారు. కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు, కాంటీన్ నడుపుకొని హక్కుకు ఎవరు షెడ్యూలు కొనుగోలు చేయకపోవడంతో వాయిద వేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ భువనగిరి డివిజన్ ఇన్స్‌పెక్టర్ బి.సుమతి, కొడవటూరు దేవాలయ ఈవో వంశీ, అర్చకులు, పాటదారులు, ఆలయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ హుండీ ఆదాయం రూ.లక్ష,87 వేల 802

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.లక్ష 87 వేల802లు ఆదాయం వచ్చినట్లు ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈసందర్భంగా ఈఓ మాట్లాడారు 2023 సెప్టెంబర్1 నుంచి 2023 డిసెంబర్ 14 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు, 100 రోజుల ఆదాయాన్ని గురువారం ఆలయం లో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్‌పెక్టర్ బి.సుమతి పర్యవేక్ష ణలో లెక్కించి న్నట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



చిరంజీవి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా వంగాల చిరంజీవి దశదిన కర్మకు పంచాయతీ రాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం హాజరై చిరంజీవి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చిరంజీవి అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు .అదేవిధంగా సీత్యాతండా లో బీఆర్ఎస్ నాయకుడు గుగులోత్ వీరన్న అస్వస్థతకు గురై ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు దేవరాజు, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ బజ్జూరి అశోక్, నాయకులు చింత రవి, కృష్ణ మూర్తి, నర్సింహులు, పరుశ రాములు, మేడ బద్రి, కూతాటి నర్సింహ, గుండె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ

రఘునాథ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-రఘునాథపల్లి



పోలీసులు విధి నిర్వహణలోఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వివరించాలని డిసిపి సీతారాం కోరారు. గురువారం సాయంత్రం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎసిపి శ్రీనివాస్‌రావు, జనగామ, రఘునాథ్ పల్లి సిఐలు శ్రీనివాస్‌యాదవ్, ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ హెచ్ ఓ లు రఘుపతి, కానిస్టేబుల్ హెడ్ నరసయ్య, శ్రీనివాస్, నవీన్ రెడ్డి, కానిస్టేబుల్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ వీరన్న, మహిళా కానిస్టేబుల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

హైన భయంతో.. భయాందోళనలో గ్రామస్తులు

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో ప్రజలు హైన భయంతో భయాందోళనకు గురవుతున్నారు. గ్రామనికి చెందిన జొన్నగోని జయరాములు, కుమ్మరి ఎల్లయ్య, పురుమని భూమయ్య వ్యవసాయ బావుల వద్ద కట్టేసి ఉన్న లేగ దూడలను, గత మూడు రోజులుగా హైన తింటూ ఉండడంతో ప్రజల్లో భయాందోళన ఏర్పడడంతో గ్రామస్తులు రాత్రి వేళల్లో వ్యవసాయ బావుల వద్ద పశువుల కాపలా పడుకోవడం జరుగుతుంది. అటవీశాఖ అధికారులు స్పందించి వెంటనే ఈసమస్యకు పరిష్కారం చూపాలని కోరుకుంటున్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్‌లో జపాన్‌లో ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జపాన్‌లో శక్తివంతమైన హాస్పిటాలిటీ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఆకర్షనీయమైన జీతం ప్యాకేజీతో ఆదేశంలో టామ్‌కామ్ సహకారంతో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఉమారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ కార్మిక శాఖ, ఉపాధి శిక్షణ కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ, జపాన్ ప్రభుత్వ పథకం స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్ కింద జపాన్‌లో పని చేసేందుకు అర్హత కలిగిన హోటల్ మేనేజ్‌మెంట్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 16న టామ్‌కామ్ ఆధ్వర్యంలో హన్మకొండలోని ములుగు రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కార్యాలయంలో జపాన్‌లోని హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులను గుర్తించడానికి ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అర్హత సాధించడానికి తప్పనిసరిగా హోటోల్ మేనేజ్‌మెంట్ డిప్లొమా, డిగ్రీ కలిగి ఉండాలని, హోటల్ పరిశ్రమలో ఎఫ్‌బిగా అనుభవం కలిగి ఉండాలని, 22 నుండి 27 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్‌లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు తరువాత అందిస్తారని, అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు అప్‌డేట్ చేసిన రెజ్యూమ్, సంబంధిత ధృవీకరణ పత్రాలతో ఈనెల 16న నిర్వహించే డ్రైవ్‌కు హాజరు కావాలని ఆమె కోరారు. మరిన్ని వివరాల కోసం టామ్‌కామ్ 7893566493 లేదా 9849639539 లేదా 9100798204 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రానికి చెందిన గాదేపాక కొమురయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందడంతో మృతుడి కుటుంబానికి శుక్రవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత నందించింది. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి బండి భగవంత్ గౌడ్ సహకారంతో 25 కిలోల బియ్యం, నిత్యావసరాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మృతుడి కుటుంబసభ్యులు గాదేపాక కుమార్, గాదేపాక మధు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
శుక్రవారం | డిసెంబర్ 15, 2023 | www.navatelangana.com

మంత్రి సీతక్కను కలిసిన నాయకులు

నవతెలంగాణ-గంగారం



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ అండ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సచివాలయం లో పదవిపీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. గంగారం మండల పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ ఈసం రమసురేష్, సర్పంచ్‌లు, చుంచ వెంకటలక్ష్మి, మహేందర్ చింత సారక్క, బక్కయ్య, ఈసం నర్సక్క, జజ్జరీ వసంత, ఈసం నరసక్క సాంబయ్య, జనగాం నరేష్, జాడి జితేందర్, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: జడ్పీటీసీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు గురువారం మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన ఇదునూరి శ్రీనివాస్ కుమారుడు సాయి కిరణ్ (22) హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ ల్లో చికిత్స పొందుతూ చనిపోగా రాత్రి వెళ్లి సాయికిరణ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు మూడు రవీందర్ రెడ్డి సర్పంచ్ శెట్టిపల్లి ఉమా సోమయ్య మాజీ సర్పంచ్ వీరేష్ సీనియర్ నాయకులు చీకటి సోమయ్య ఇదునూరి బ్రహ్మయ్య మాచర్ల వెంకన్న ముదుపు వెంకట్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న జీడీఎస్ ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-గంగారం

కొత్తగూడ సబ్ పోస్ట్ ఆఫీస్ గ్రామీణ తపాల ఉద్యోగులు గురువారం మూడవరోజు నిరవధిక సమ్మె కొనసాగింది. జీడిఎస్‌ల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు కేంద్ర జీడిఎస్ ఇచ్చిన నిరవధిక సమ్మె పోరాట కార్యక్రమంలో భాగంగా మూడవరోజు నల్ల రిబ్బన్లు కట్టుకొని న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన తెలిపారు. స్థానిక కొత్తగూడా సబ్ పోస్ట్ ఆఫీస్ ఉమ్మడి గంగారం కొత్తగూడ మండల గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు గురువారం ముఖానికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన సమ్మె ఏర్పాటు చేశారు. మా జీడిఎస్ ఉద్యోగుల కుటుంబములకు వైద్య సౌకర్యం కల్పించాలని మా ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. మా యొక్క డిమాండ్స్ చట్టబద్ధమైన డిమాండ్స్ అమలు చేసే వరకు సమ్మె విరమించేది లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో దుర్గం శిరీష్‌కుమార్, లక్ష్మీనారాయణ, రవికుమార్, నరసింహారావు, రామక్క, చంద్రశేఖర్, స్రవంతి, లక్ష్మణ్, శిరీష, స్వాతి, భవాని, సునీలు, రహిమ, సుదర్శన్, రాహుల్, సాయిచరణ, ప్రభాస్ గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

గార్ల:

తపాలా ఉద్యోగులకు 8 గంటల పని కేటాయింపు, పెన్షన్ తో సహా అన్ని ప్రయోజనాలు సమకూర్చాలని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బండి జయరాజ్, పట్టాబి రామయ్య లు డిమాండ్ చేశారు. నేషనల్ యూనియన్ అఫ్ గ్రామీణ బ్యాంకు సేవా, అల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపు లో భాగంగా స్థానిక పోస్ట్ కార్యాలయం ఎదుట తపాలా ఉద్యోగస్తులు చేపట్టిన సమ్మె గురువారం మూడవ రోజు కు చేరుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రూప్ ఇన్సూరెన్స్ యాభై వేలకు పెంచాలని, జీడిఎస్ ఉద్యోగులను 12, 24, 36 సంవత్సరాల సర్వీసు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ ల నాయకులు కందునూరి శ్రీనివాస్, జె.వెంకన్న, జి.సక్రులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈసమ్మెలో జిల్లా నాయకులు మౌలాలి మహ్మద్, వెంకటేశ్వర్లు, రియాజ్, రామకృష్ణ, జిడిఎస్ లు జమీలా, అనూష, అరుణ్, చంద్రశేఖర్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల

మిచౌంగ్ తుఫాను కారణంగా, చీడ పీడల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. మిచౌంగ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరుతూ గురువారం రైతులతో కలిసి తహశీల్దార్ స్వాతి బిందుకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించిందని, చేతికొచ్చిన వరి పంట పొలాల్లో దెబ్బతిందని, నూర్పిడి చేసిన పంట కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిందని, పత్తి పంట వర్షానికి తడిసి రంగు మారిందని ఆవేదన వెలిబుచ్చారు. మిర్చి పంటకు గుబ్బ తెగుళ్ళు, తామర పురుగు, ఎర్రనల్లి లాంటి తెగుళ్ళు సోకి వేలాది ఎకరాలలో పంట నష్టం జరిగిందని, ఒకవైపు తెగులు మరొకవైపు అకాల వర్షాలతో రైతులు ఆరుగాలం చేసిన కష్టం పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్టాలకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, నష్టపోయిన ఇతర పంటలను అంచనాలు వేసి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారంగా పంటల వారీగా వరి, మొక్క జొన్నలకు రూ.30 వేలు, పత్తికి రూ.50 వేలు, మిర్చి పంటకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి నష్టపోయిన అన్ని పంటలకు బీమా పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.మనోహర్, ఎం.వీరభద్రం, సిహెచ్.గణేష్, మాన్య, మంగయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థినిల ప్రతిభ

నవతెలంగాణ-బయ్యారం



51వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024లో మండలంలోని నామాలపాడు ఈఎంఆర్ఎస్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించారు. ఈనెల 12న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేటలో జరిగిన 51 వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024 లో జరిగిన కంప్యుటేషనల్ థింకింగ్ (మ్యాథమెటిక్స్) విభాగంలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న అశ్విత, తేజశ్రీ విద్యార్థినిలు పాల్గొని తమ ప్రతిభను చక్కగా ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ఏ, బి విభాగాల్లో ప్రథమ బహుమతులను సాధించుకున్నారు. బహుమతులు సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ కె.రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, టీజీటీ మ్యాథమెటిక్స్ బోధకురాలు లావణ్య, అధ్యాపక బృందం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

బడి బయట పిల్లల గుర్తింపు సర్వే

నవతెలంగాణ-పెద్దవంగర

బడి బయటి పిల్లలను గుర్తించేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో సీఆర్పీలు సర్వే చేపడుతున్నారు. ఇందులో భాగంగా గురువారం సీఆర్పీ రమాదేవి సోమ్ల తండా, భగ్య తండాల్లో సర్వే చేపట్టారు. ఆయా తండాల్లో బడిబయట పిల్లలు ఎవరూ లేరని సీఆర్పీ గుర్తించారు. తండాల్లో కొద్ది మంది పిల్లలు గత ఐదు రోజులుగా బడికి వెళ్లడం లేదని గుర్తించిన ఆమె వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి పంపించాలని సూచించారు. బడిబయట పిల్లల సర్వే వచ్చే నెల 10 వరకు కొనసాగుతుందని, ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని సూచించినట్లు రమాదేవి తెలిపారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం, స్టేజి తండా శివారు కుద్యా తండా వాసి జాటోత్ భావ్‌సింగ్ (70) గురువారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు, ఆయన భౌతికగాయానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వాళ్ళ కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఓదార్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, గంధసిరి కృష్ణ ,స్టేజీ తండా సర్పంచ్ జాటోత్ భీమా నాయక్ తదితరులు ఉన్నారు.

పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నవతెలంగాణ-గూడూరు



పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఓటమి గెలుపులు సహజమని, నేటి ఓటమి గెలుపుకు నాంది అవుతాయని ప్రతి కార్యకర్త ఆధ్వర్యంలో ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేశారు. కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలన్నారు ప్రజలకు ఎల్ల వేళలా అండగా ఉండాలని వారికి సంక్షేమ ఫలాలు, ప్రభుత్వ హామీలు అమలు పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రజల పక్షాన ఉంటు భవిష్యత్ కార్యాచరణ చేయాలని, నేను ఎప్పుడు పార్టీ కార్యకర్తలకు అండగా అందుబాటులో ఉంటానని మహబూబాబాద్ నియోజకవర్గంలోనే ఉంటా అని ప్రతి కార్యకర్త ఎల్ల వేళలా తనను కలవవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకష్టారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, ఎంపిటిసిల పోరం అధ్యక్షులు బోడ కిషన్, మంగీలాల్ సంపత్‌రావులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



నవతెలంగాణ-గార్ల

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా హైదరాబాదు లోని సచివాలయం లో పొంగులేటి ఛాంబర్ లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం తో పాటుగా మెమోంటోను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

స్వయం పాలన కోసం పోరాటం చేయాలి

తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్

నవతెలంగాణ-గూడూరు



స్వయంపాలన కోసం పోరాటానికి సిద్ధం కావాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు గూడూరు మండల కేంద్రంలో మల్లు దొర కమ్యూనిటీ హాల్ తుడుందెబ్బ ఏకీకరణ సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా చట్టాలు హక్కుల అమలు కోసం స్వయం పాలన దిశవైపు పోరాటాలు చేసే విధంగా సంఘాలన్నీ ఏకతాటిమీదకు రావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం నరేంద్ర ఆధ్వర్యంలో తుడుం దెబ్బ ఏకీకరణ కోసం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. దబ్బకట్ల సుమన్, అల్లం కోటి, గోగ్గల రామస్వామి, బోల్లి సారయ్య, కుడిమెత శ్రీనివాస్, వజ్ర ప్రవీణ్, బంధం శ్రీను తొమ్మిది మందితో కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి ఏకీకరణ కోసం కృషి చేస్తారన్నారు. ఈసమావేశంలో తుడుం దెబ్బ అడ్వయిజర్ పోడుగు శ్రీకాంత్, తుడుం దెబ్బ వ్యవస్థాపక సభ్యులు కల్పి వీరస్వామి, తుడుం దెబ్బ కార్యదర్శి పడిగే నాగేశ్వరావు, తుడుం దెబ్బ సహాయ కార్యదర్శి అల్లం కోటి, ప్రచార కార్యదర్శి తాటి వాసం ఆనంద్‌లు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి: సీడీపీవో శిరీష



నవతెలంగాణ -మరిపెడ

బాల్య వివాహాలను, బాలికల అక్రమ రవాణాలను అరికట్టాలని మరిపెడ సిడిపిఓ శిరీష అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, యల్లంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో "బేటి బచావో- బేటి పడావో"అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిచారు. ఈకార్యక్రమానికి మరిపెడ ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి వివరించారు. బాలికలు అన్నీ రంగాలలో ముందుండాలని బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. చిన్న వయసులో పెళ్లిళ్ల చేయడం వల్ల రక్తహీనత జబ్బులు వస్తాయని ఆమె గుర్తు చేశారు. అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలని కోరారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో పిల్లలు గొప్పగా ఎదగాలని వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాలు గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి వివరించారు. హెల్ప్‌లైన్ నంబర్స్ 1098,181,100,1930 గురించి గుర్తు చేశారు. విధ్యార్థులకి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, లైంగిక వేదింపుల మీద వ్యాస రచన నిర్వహించి, అం దులో రాణించిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో తాత్కాలిక ప్రధాన ఉపాధ్యాయుడు నాగరాజు, ఇతర ఉపాధ్యాయునులు, ఏసి డీపీఓ రాజ్యలక్ష్మీ, సూపర్‌వైజర్ శ్రీలత, విద్యార్థులు మొత్తం 200 మంది, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ సంధ్యారాణి, రాకేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

జీడీఎస్ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి


నవతెలంగాణ-గూడూరు



జీడీఎస్ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మా డిమాండ్స్ అమలు చేసే వరకు సమ్మె విరమించడం జరగదని వరంగల్ డివిజన్ మాజీ అధ్యక్షులు బొబ్బ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలోని గూడూరు సబ్ పోస్ట్ ఆఫీస్ గ్రామీణ తపాల ఉద్యోగులు మూడవరోజు నిరవధిక సమ్మె కొనసాగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, జీడీఎస్‌ల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు కేంద్ర జీడీఎస్ ఇచ్చిన నిరవధిక సమ్మె పోరాట కార్యక్రమంలో కొనసాగుతుందన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు సమయం వెసులుబాటు కల్పించాలని, అధిక పని భారం తగ్గించాలని, గ్రామీణ తపాల ఉద్యోగులు రిటైరైన వారికి పెన్షన్ అమలు చేయాలని, జీడీఎస్ ఉద్యోగుల కు వైద్య సౌకర్యం కల్పించాలని , జీడీఎస్ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన డిమాండ్లు పరిష్కరించే అంతవరకు సమ్మె విడమించేది లేదని తేల్చి చెప్పారు. ఈకార్యక్రమంలో బి.వెంకటేశ్వర్లు,ఉప్పలయ్య, సూరయ్య, అశ్విని, కిరణ్, కార్తిక్, మహేశ్, వెంకటరమణ, వెంకన్న, గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండల కేంద్రంలోని డిసెంబర్ 1 న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్- స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి సహకారంతో విద్యార్థులకు ముగ్గులు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ పాల్గొని మాట్లాడుతూ హెచ్‌ఐవి ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, తెలియని వారికి కూడా అవగాహన పరచడం మన బాధ్యత అని అన్నారు. మన దేశంలో యువత ఎక్కువగా తప్పుడు మార్గంలో వ్యవహరిస్తూ మత్తు పదార్థాలకు బానిసలై చెడు వ్యసనాలు అలవర్చుకుంటున్నారు. దానిలో భాగంగానే విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించి ముగ్గులు - డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో కాలేజ్ ప్రిన్స్ పాల్ అజీజ్ బేగ్, ఏ ఎస్సై రాజయ్య, అధ్యాపకులు కృష్ణ ప్రసాద్, బాలకష్ణ సంస్థ స్టాఫ్ నర్సు శాంతారాణి, అవుట్ రిచ్ వర్కర్ రమాదేవి, సిబ్బంది సరోజన, జ్యోతి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



మురుగు కాలువలో మృత శిశువు లభ్యం

విచారణ చేపట్టిన ఆరోగ్యశాఖ అధికారి అంబరీష

నవతెలంగాణ-తొర్రూర్

మురుగు కాలువలో గుర్తుతెలియని మగ శిశువు మృతదేహం లభ్యమైన ఘటన పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే. గురువారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు సమీపంలోని మురుగు కాలువలో తెల్లవారుజామున స్థానికులకు శిశువు మృతదేహం కనిపించింది. స్థానికులు పోలీసులు, ఇతర అధికారులకు సమాచారం అందించారు. డీఎంహెచ్‌వో అంబరీష్, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణి, వైద్య, పోలీస్ అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని శిశువు మృతదేహాన్ని పరిశీలించారు. అప్పుడే పుట్టిన మగ శిశువుగా అధికారులు గుర్తించారు. పోలీసులు అక్కడికి చేరుకొని శిశువు మృతదేహానికి పంచనామా నిర్వహించి స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మునిసిపాలిటీ వార్డు ఆఫీసర్ కొమ్ము దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు. కాలువలో ఎవరు మృతదేహాన్ని పడవేశారు, ఏ ఆసుపత్రిలో ఆ శిశువు ప్రసవమైంది, ఎవరు ప్రసవం చేశారు. అనే కోణంలో దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

శిశువు మృతిపై విచారణ

పట్టణంలోని పెద్ద చెరువు సమీపంలో మురుగు కాలువలో అప్పుడే పుట్టిన మగ శిశువు మృతదేహాన్ని వదిలేసిన ఘటనపై జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష విచారణ చేపట్టారు. పలు ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అర్హతలు లేని వారితో వైద్యం చేయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. గ్రామాల్లో గర్భవతుల వివరాలు సమగ్రంగా సేకరించాలని, ప్రసవాల వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. దానికి అంగన్‌వాడీ టీచర్లు చొరవ తీసుకోవాలని కోరారు. ఆధునిక సమాజంలో భ్రూణ హత్యలు జరగడం సిగ్గుచేటన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవాల వివరాలు సక్రమంగా నమోదు చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక అధికారులు పాల్గొన్నారు.

డీఎస్పీ నళినికి తిరిగి పోస్టింగ్ ఇవ్వాలి

నవతెలంగాణ-ఇనుగుర్తి



తెలంగాణ ఉద్యమంలో తమ పదవీకి త్యాగం చేసిన డిఎస్పి నలినీకి తిరిగి మళ్లీ పోస్టింగ్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అంతర్జాతీయ క్రీడాకారుడు కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ లీడర్ ఇస్లావత్ ఆలోజి విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన పదవీని త్యాగం చేసిన డిఎస్పి నళిని ఆమె తెలంగాణ ఉద్యమ ఖిల్లా ఓరుగల్లు వారసత్వానికి పునికి పుచ్చుకుందని ఉద్యమం వైపుకు ఉరకలు వేసి సీమాంధ్ర పాలనలో తెలంగాణ ఉద్యోగులకు వేధింపులు సహజమని రాష్ట్రం సాధించుకుంటే బతుకులు బాగుపడతాయని తెలంగాణ సాధించడం కొరకు డీఎస్పీ ఉద్యోగాన్ని త్యాగం చేసిన వీర వనిత తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమకారుని డీఎస్పీ నళిని అని అన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద అమర నిరాహార దీక్ష చేపట్టిన నలిని. తెలంగాణ ఉద్యమం కొరకు ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని విద్యార్థులకు యువకులకు ఉద్యమ జేఏసీలకు అండగా ఉంటూ డిఎస్పి ఉద్యోగాన్ని త్యాగం చేసిన తెలంగాణ ముద్దుబిడ్డ డీఎస్పీ నళిని కి తిరిగి మరల డీఎస్పీ నళిని మేడమ్‌కు పోస్టింగ్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు అభినందనలు.. మెమోంటోలు ప్రధానం



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఈనెల 11 నుండి ప్రాంతీయ ఖమ్మం రీజన్ స్థాయి లో నిర్వహించినటువంటి సహా పాఠ్య కార్యక్రమాలలో ఇనుగుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల (బాలికలు) పాఠశాల/ విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొని ప్రాంతీయ స్థాయిలో అన్ని ప్రథమ బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ బి. భాగ్యం అభినందనలు తెలిపారు. హిందీ వకత్వ పోటీలో ప్రథమ బహుమతి, సీనియర్స్ నత్య ప్రదర్శన లో ప్రథమ బహుమతి, జూనియర్స్ పాటల పోటీలో ప్రథమ బహుమతి, యూత్ పార్లమెంట్ లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు అని ప్రిన్సిపల్ బి. భాగ్యం తెలిపారు. అలాగే అన్నింటిలో ప్రథమ స్థాయి సాధించినందుకు చాలా ఆనందదాయకం అని తెలుపుతూ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తూ ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని, ఇదే ఆత్మ విశ్వాసంతో మీ ప్రతిభ కనబరచాలని ప్రిన్సిపల్ బి. భాగ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.భాగ్యం, వైస్ ప్రిన్సిపల్ బి.వెంకయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సోమనాథ కళా పీఠం పురస్కార గ్రహీతల ఎంపిక

డిసెంబర్ 31 న పురస్కారాల ప్రధానం

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలమైన జనగామ జిల్లా పాలకుర్తిలోని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక 2021-22 ద్వైవార్షిక పురస్కార గ్రహీతల ఎంపిక ప్రక్రియ పూర్తి అయిందని పీఠం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, ఇమ్మడి దామోదర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సోమనాథ సాహిత్య కానుకుర్తి శెట్టి సోమశేఖర్, సోమనాథ సామాజిక శోధన పురస్కారంకు డాక్టర్ నలిమెల భాస్కర్, సోమనాథ రంగస్థల పురస్కారంకు మంచాల రమేశ్, పందిళ్ల శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వచ్ఛంద భాషా సేవ పురస్కారంకు డాక్టర్ మైథిలి అబ్బరాజు, వీరమనేని చలపతిరావు సాహిత్య పురస్కారంకు ఎం ఎస్ ఆర్ వెంకటరమణ, ముశం దామోదర్ రావు ప్రాచీన చరిత్ర వైజ్ఞానిక పరిశోధన పురస్కారంకు డాక్టర్ సి ఎస్ ఆర్ ప్రభు, డాక్టర్ రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారంకు డాక్టర్ అరూరి మహేందర్, దేవగిరి రాజయ్య స్మారక బిరుదుకు బూస రేణుకారాధ్య ఎంపికయ్యారని వివరించారు.ఈ కార్యక్రమానికి రాపోలు ఆనంద భాస్కర్, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, డాక్టర్ టి శ్రీరంగస్వామి, మార్గం లక్ష్మీనారాయణలు సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తారని తెలిపారు. డిసెంబర్ 31 ఆదివారం పాలకుర్తిలో పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.